



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం 06 నవంబర్ 2025
వైఎస్ఆర్ కడప
పేజీలు - 08

- టీడీపీ జిల్లా అధ్యక్షుడి ఎంపికపై కొనసాగుతున్న ప్రతిష్టంభన
- ఐవీఆర్ఎస్ సర్వే, ఇంఛార్జి మంత్రి నివేదికతో మారిన రాజకీయ సమీకరణాలు
- చంద్రబాబు తిరిగిరాగానే పార్టీ అధ్యక్షుల ఎంపికపై దృష్టి
- వచ్చే వారం ప్రకటించే అవకాశం

# సైకిల్ సారదెవరు?





కడప బ్యూరో - మేజర్‌న్యూస్

టీడీపీ జిల్లా అధ్యక్షుడి ఎంపికపై ప్రతిష్టంభన కొనసాగుతూనే ఉంది. వచ్చే స్థానిక ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనే సత్తా ఉన్న నేతకు జిల్లా బాధ్యతలు కట్టబెట్టాలని అధిష్టానం ఆచితూచి వ్యవహరిస్తోంది. ఇప్పటికే జిల్లా నేతల అభిప్రాయాలను నేరుగా, ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా పార్టీ శ్రేణుల మనోగతాన్ని తెలుసుకున్న పార్టీ పెద్దలు జిల్లా ఇంఛార్జి మంత్రి సవిత ద్వారా నివేదిక తెప్పించుకున్నట్లు తెలుస్తోంది. తాజాగా పార్టీ సర్వే బృందం షోటీం నాలుగు రోజుల క్రితం సర్వే నిర్వహించినట్లు తెలుస్తోంది. దీంతో రాజకీయ సమీకరణలు ఒక్కసారిగా మారిపోయాయి. ప్రస్తుతం పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు లండన్ పర్యటనలో ఉన్న నేపథ్యంలో ఆయన తిరిగి రాగానే వచ్చే వారం రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా అధ్యక్షులను ప్రకటించే అవకాశం ఉంది. దీనితో పాటు బద్వేల్ నియోజక వర్గ ఇంఛార్జిని కూడా ఎంపిక చేస్తారని తెలుస్తోంది. జిల్లా అధ్యక్ష రేసులో జమ్మలమడుగు నియోజక వర్గ నాయకుడు చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, ప్రస్తుత జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డి పేర్లు ముందున్నాయి.

2 పేజీలో

గ్రాఫిక్స్..

# బుకీలు అరెస్టు

- ప్రొద్దుటూరు కేంద్రంగా ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న 6 మంది సభ్యులు ముఠా అరెస్ట్
- రూ. 6,28,000-00 నగదు, 8 సెల్ ఫోన్‌లు, నాలుగు బ్యాంకు పాస్ పుస్తకాలు స్వాధీనం
- ముఠా సభ్యులు పైనా నాన్ బెయిలబుల్ కేసులు
- క్రికెట్ బెట్టింగ్ వెబ్ సైట్లను బ్లాక్ చేయించుటకు డిజిపికి ప్రతిపాదనలు జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్



కడప క్రైమ్, మేజర్‌న్యూస్ : ప్రొద్దుటూరు కేంద్రంగా ఏర్పాటు చేసు కొని ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న ముఠాను బుధవారం పొద్దుటూరు డిఎస్పి ఆధ్వర్యంలో అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ నచ్చికేతు విశ్వనాథ్ తెలిపారు. బుధవారం కడప జిల్లా పోలీస్ కార్యాల యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ గత కొద్ది కాలంగా ప్రొద్దుటూరులో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ కార్యకలాపాలు సాగిస్తున్నట్లు తమ దృష్టికి రావడంతో పొద్దుటూరు డిఎస్పి భావన ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం ..మిగతా 2పేజీలో

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించండి!

- జిల్లా సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)ని.. మరింత అభివృద్ధి పథంలో నడిపించాలి
- హెచ్.డి.ఎస్. సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి
- అన్ని విభాగాల్లో అవసరమైన వైద్య పరికరాల కోసం రూ. 3.5 కోట్ల ప్రతిపాదనలు ఆమోదం



కడప రిమ్స్ - మేజర్‌న్యూస్: జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న జిల్లా సర్వజన ఆసుపత్రి (జిజిహెచ్)ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని హెచ్.డి.ఎస్. ఛైర్మెన్, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరు కూరి సభ్యులను ఆదేశించారు. బుధవారం రిమ్స్ ప్రభుత్వ వైద్యకళాశాల బోర్డు మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్, జిజిహెచ్ హెచ్ డీఎస్ ఛైర్మన్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగిన 51వ ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తోపాటు కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, కడప నగర కమీషనర్ మనోజ్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.కె.నాగరాజు, తెదేపా పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయిలో ప్రజా స్పందనలలో కడప జిజిహెచ్ మంచి ప్రతిభ కనపరిచినందుకు డాక్టర్లను అభినందించారు. జిజిహెచ్ లో అన్ని విభాగాల్లో డాక్టర్లు ఉన్నారని ప్రజలకు మంచి ఆరోగ్య సేవలు ..మిగతా 2పేజీలో

## వరి కొనుగోలు.. కేంద్రాలు ఏర్పాటు

- 22 రైతు సేవా కేంద్రాల్లో కొనుగోలు
- గ్రేడ్-ఏ రకం కనీస మద్దతు ధర క్వింటాలకు రూ.2,389



2లో

## శివాలయాల్లో.. కార్తీక శోభ

భక్తులతో కితకిటలాడిన శివాలయాలు



2లో

## అంగరంగ వైభవంగా గంధోత్సవం



గంధ మహోత్సవంలో పాల్గొన్న సంగీత ప్రముఖులు ఏఆర్ రెహమాన్

2లో

# బుకీలు అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

జరిగిందన్నారు . ఈ క్రమంలో ఈనెల మూడవ తేదీన చాపాడు మండలం చిన్న గురవలూరు గ్రామానికి చెందిన పెదమల్ల జగన్ అను వ్యక్తి తన ద్వారా బెంగుళూరు కేంద్రముగా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న కొంతమంది ముఠా సభ్యులు ఆన్‌లైన్ ట్రేడింగ్ కొరకు తమకు కరెంట్ అకౌంట్లు కావాలని చెప్పి తన ద్వారా వివిధ బ్యాంక్ లలో కరెంట్ అకౌంట్లు ఓపెన్ చేయించి తద్వారా బెట్టింగ్ నిర్వహిస్తూ అవి ఫ్రీజ్ కాగానే మరిన్ని అకౌంట్లు కావాలని ఒత్తిడి చేయడంతో అందుకు అతను సహకరించకపోవడంతో అతని పై దాడి చేసి అతని ఏటీఎం కార్డు ముఠా సభ్యులు తీసుకోవడంతో బాధితుడు ప్రొద్దుటూర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందన్నారు. విచారణలో బెంగుళూరులో పి.జి. నడుపుతున్న, ప్రొద్దుటూర్ మండలం లింగాపురం గ్రామానికి చెందిన వీర శంకర్, చంద్ర ఇద్దరూ రాయల్ బుక్ 365. కం. ఇన్ అను వెబ్ సైట్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ, అనేక బ్యాంక్ అకౌంట్‌ల ద్వారా కూడా లాభాలు జరిపినట్లు విచారణలో వెల్లడైందన్నారు. తీగ లాగితే డొంక కదిలినట్టు ప్రొద్దుటూరు నుండి దుబాయ్ వరకు ఈ ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ సాగుతున్నట్లు తెలిసిందన్నారు. ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన చెన్న కృష్ణ, నరేంద్ర, మేరువ హరి, సుధీర్ కుమార్ రెడ్డి, కృష్ణా రెడ్డి, రవి తేజలను అరెస్టు చేసి వారి వద్ద నుండి 8 సెల్ ఫోన్లు, నాలుగు పాసుబుక్కులు, ఆరులక్షల 28 వేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకొని విచారిస్తున్నమని తెలిపారు. మొత్తం 16 బ్యాంక్ అకౌంట్ల ద్వారా క్రికెట్ బెట్టింగ్‌కు చెందిన అక్రమ లావాదేవీలు చేసినట్లు, సదరు అన్ని బ్యాంక్ అకౌంట్లో బెట్టింగ్‌కు సంబంధించిన రూ.8.7 లక్షలు ఫ్రీజ్ చేయించామని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. అనుమానాస్పద లావాదేవిలు జరిపిన అన్నీ అకౌంట్లను ఫ్రీజ్ చేయమని ఆయా బ్యాంకులను కోరడం జరిగిందని తెలిపారు. పరారీలో వున్న వీరశంకర్, చంద్రలను అరెస్టు చేయుటకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.

## పలు శివాలయాల్లో కార్తీక శోభ

**చెన్నూరు, మేజర్‌న్యూస్:** కార్తీక పౌర్ణమి సందర్భంగా చెన్నూరు మండలంలోని శివాలయాలు కార్తీక శోభను సంతరించుకున్నాయి. బుధవారం తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలి వచ్చి స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు.మహిళలు తెల్లవారు జామున అయిదు గంటల నుంచే స్వామి, అమ్మవార్లను దర్శించి ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించారు.మండలంలోని ప్రముఖ దేవాలయాలైన శ్రీ మల్లేశ్వర స్వామి,శ్రీ నాగేశ్వర స్వామి,ఉప్పరపల్లి నాగ నాగేశ్వర స్వామి,శివాలపల్లి కాశీ విశ్వనాథ స్వామి,కైలాసగిరి శ్రీ సిద్దలింగేశ్వర స్వామి,రామనపల్లి శ్రీ మల్లికార్జున స్వామి,కొండపేట ఉమా మహేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.భక్తుల తాకిడితో ఆలయ ప్రాంగణాలు భక్తి వాతావరణాన్ని సంతరించుకున్నాయి.పలు ఆలయాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం నుంచి భజన కార్యక్రమాలు,దీపారాధనలు నిర్వహించారు.ఆలయాల వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సీఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆలయాల వద్ద బందోబస్త్ ఏర్పాటు చేశారు.

## అంగరంగ వైభవంగా గంధోత్సవం

**పెద్ద దర్గాలో గంధాన్ని సమర్పించిన పీఠాధిపతి**
**గంద మహోత్సవంలో పాల్గొన్న సంగీత ప్రముఖులు ఏఆర్ రెహమాన్**

కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్: దేశంలోనే ప్రసిద్ధ సూఫీ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రమైన కడప , అమీన్‌పీర్ పెద్దుదర్గాలో వెలసిన హజరత్ సూఫీ సరమస్తసాని చల్లాకష్ ఖ్వాజా సయ్యద్‌షా ఆరీఫుల్లా మొహమ్మద్ మహమ్మదుల్ హుసేనీ చిస్టివుల్ ఖాద్రి ఉరుసు అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. అమీన్ పీర్ దర్గా ఉరుసు మహోత్సవం పెద్ద దర్గాలో సూఫీ సర్ మస్త్ సాని చిల్లా కష్ ఆరిఫుల్లా మహమ్మద్ మొహమ్మద్ ఉల్ చిష్తి ఉల్ ఖాదరి వారి గంధ మహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. ఉరుసు లో మొదటి రోజు లో భాగంగా ఉదయం 10 గంటలకు ఫకీర్లు మేళ తాళాలతో దర్గా నుండి బయలుదేరి బాదుల్లా ఖాన్ మకాన్ చేరుకొని అక్కడ ఫతేహ సమర్పించి అన్న ప్రసాదం పంపిణీ జరిగింది. అనంతరం సాయంత్రం మూడు గంటలకు తిరిగి దర్గాకు చేరుకున్నారు. దర్గా పీఠాధిపతి ఆరిపుల్లా హుస్సేనీ గారు మలాంగ్ షా మూడు రోజుల దీక్ష కొరకు గద్ది నషీన్ పై కూర్చోబెట్టినారు. మూడు రోజులు నిద్రాహారాలు మాని తప్పా బంగిమలు ఉంటూ ఈ దర్గా పూర్వపు గురువుల సూఫీ యోగ తత్వాన్ని ప్రదర్శించారు.రాత్రి 9 గంటలకు గంధ మహోత్సవం ప్రారంభమైంది. పీఠాధిపతి స్వగృహం నుండి గంధకలశం తీసుకొని వచ్చి స్వామివారి మజార్ మీద సమర్పించి ఫతేహా సమర్పించారు. రాత్రి 10 గంటలకు ప్రముఖ ఖవ్వాలి అస్లాం అనీస్ రైస్ చే గొప్ప ఖవ్వాలి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇప్పటికే నగరమంతా విద్యుత్ దీపాలతో ధగ ధగ లాడుతున్నది వచ్చే భక్తుల కోసం పీఠాధిపతి ఆధ్వర్యంలో ఉచిత వసతి భోజన వసతి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగినది ప్రముఖ సంగీత విద్వాంసుడు ఏఆర్ రెహమాన్ పెద్ద దర్గా ఉరుసు గంధ మహోత్సవంలో పాల్గొన్నారు.

# సైకిల్ సారదెవరు?

(మొదటి పేజీతరువాయి)

పార్టీ జిల్లా అధ్యక్షుల ఎంపికపై అధిష్టానం తీవ్ర జాప్యం చేస్తోంది. సారధ్య బాధ్యతలు ఎవరికి అప్పగించాలన్న దానిపై స్పష్టమైన నిర్ణయానికి రాలేకుంది. పార్టీ వర్గాల కథనం మేరకు జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. ఆమేరకు అధిష్టానం సంకేతాలిచ్చినట్లు సమాచారం. ప్రస్తుత అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డి మరో అవకాశం కోసం గట్టిపట్టుదలగా ఉండటంతో అధినేత బాబు ఆచితూచి స్పందిస్తున్నారు. ఇటీవల మరోసారి ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా అభిప్రాయ సేకరణ చేపట్టడం, జిల్లా ఇంఛార్జి మంత్రి సవిత పార్టీ పరిస్థితులపై నివేదిక ఇవ్వడంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. పార్టీ శ్రేణుల్లో అయోమయం కొనసాగుతోంది. కొద్ది రోజుల క్రితం వరకు భూపేష్ పేరు ఖరారైందన్న ప్రచారం జరిగింది. నేడో..రేపో పార్టీ అధిష్టానం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని పార్టీ నేతలు చెబుతూ వచ్చారు. భూపేష్ నాయకత్వానికి ఎక్కువ మంది జిల్లా నేతలు మద్దతు పలికినట్లు తెలుస్తోంది. పార్టీ సంస్థాగత బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించిన అధిష్టానం జిల్లా, నియోజక వర్గ అధ్యక్షులను ఎంపిక చేసేందుకు కసరత్తు చేస్తోంది. దీని కోసం జిల్లాల వారీగా ప్రత్యేక త్రిసభ్య కమిటీలను ఏర్పాటు చేసింది. కడప లోక్‌సభకు సంబంధించి పార్టీ నాయకులు బీద రవిచంద్ర, బి.వి.జయనాగేశ్వరరెడ్డి, నాదెండ్ల బ్రహ్మం చౌదరిని సభ్యులుగా అధిష్టానం నియమించింది. ఈ కమిటీ ఆగస్టు 25న కడపలో పర్యటించి ప్రత్యేక సమావేశం నిర్వహించి పార్టీ నేతలు, శ్రేణుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టింది. అయితే.. జిల్లా అధ్యక్షుడు, పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి(వాసు) మరోసారి తనకు అవకాశం కల్పించాలని గట్టిగా కొరుతున్నారు. జమ్మలమడుగు నియోజక వర్గ ఇంఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి, ప్రొద్దుటూరు నియోజక వర్గ నాయకుడు సీఎం సురేష్‌నాయుడు పేర్లు కూడా పరిశీలనకు వచ్చినట్లు తెలుస్తోంది. వీరిపై జిల్లా అభిప్రాయాలను తీసుకున్న కమిటీ అధిష్టానానికి నివేదించింది. అందులో జోడుపదవుల నిబంధన ఆర్.శ్రీనివాసరెడ్డికి అడ్డంకిగా మారినట్లు సమాచారం. తరువాత జిల్లాలోని మెజారిటీ నేతలు భూపేష్ నాయకత్వాన్ని బలపరిచినట్లు తెలుస్తోంది. వివాదర రహితుడు, సౌమ్యుడు కావడంతో భూపేష్‌కు జిల్లా సారధ్య బాధ్యతలు కట్టబెట్టాలని కోరినట్లు తెలుస్తోంది. నేతల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవడంతో పాటు పార్టీ పటిష్టత కోసం భూపేష్ చూపే చొరవ, శ్రేణులకు అందుబాటులో ఉండటం, సామాజిక సమీకరణల నేపథ్యం వంటి కారణాలతో అధిష్టానం ఆయన పేరును దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం.

అదేవిధంగా మంత్రి నారా లోకేష్ అండదండలు పుష్కలంగా ఉన్నాయి. కానీ శ్రీనివాసరెడ్డి మరో అవకాశం కోసం పట్టుదలగా ఉన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్ట్యా అధిష్టానం కూడా ఆచితూచి అడుగేస్తోంది. ఇటీవల మరోసారి జిల్లా అధ్యక్షుడి ఎంపికపై అధిష్టానం ఐవీఆర్ఎస్ సర్వే చేపట్టింది. ఇందులో భూపేష్, శ్రీనివాసరెడ్డిలపై పార్టీ శ్రేణుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టింది. మరో వైపు జిల్లా ఇంఛార్జి మంత్రి సవిత కూడా పార్టీ పరిస్థితిపై అధినేతకు నివేదిక ఇచ్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఐవీఆర్ఎస్ సర్వే, మంత్రి నివేదికతో పరిస్థితి మారిపోయింది. ఎవరిని జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేస్తారో పార్టీ శ్రేణులకు సైతం అంతు చిక్కడం లేదు. అధినేత చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్లు మాత్రం తెలుస్తోంది. సీఎం బాబు ప్రస్తుతం లండన్ పర్యటనలో ఉన్నారు. ఆయన వచ్చిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా అధ్యక్షుల పేర్లను ప్రకటించే అవకాశం ఉంది. వచ్చే వారం జిల్లా అధ్యక్షుడి ఎంపిక పూర్తవుతుందని సమాచారం.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించండి!

(మొదటి పేజీ తరువాయి)

అందించాలన్నారు.అలాగే క్రింది స్థాయి సిబ్బంది రోగుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. వైద్య విభాగాధిపతులు కేవలం వైద్యం వరకే పరిమితం కాకుండా.. ఆయా విభాగాల్లో పరికరాల నిర్వహణ, యాజమాన్యంపై కూడా దృష్టి సారించాలన్నారు. జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి.. కేవలం జిల్లా ప్రజలకు మాత్రమే కాకుండా రాయలసీమ స్థాయిలో కూడా ప్రజలకు అత్యుత్తమ, మెరుగైన వైద్య సేవలు అందిస్తోందన్నారు. సువిశాలమైన, ఆహ్లాదకరమైన వాతావరణంతో మెరుగైన వైద్యసేవలతో వేలాది మంది ప్రజలు ప్రతి నిత్యం ఆరోగ్య రక్షణ కల్పిస్తున్న జిజిహెచ్ ఆసుపత్రిని. మరింత అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని హెచ్.డి.ఎస్. సభ్యులకు సూచించారు. జిజిహెచ్ పరిధిలో ఇప్పటికే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, కేన్సర్ రీసెర్చ్ ఆసుపత్రి, నేత్ర వైద్యశాల, మానసిక వైద్యశాలలు అందుబాటులో వున్నాయన్నారు. రాయలసీమలోనే అత్యాధునిక వైద్య సేవలు అందించే మెడికల్ హబ్ గా వైఎస్ఆర్ జిల్లా జిజిహెచ్ విస్తృత సేవలు అందిస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యం దిశగా.. జిజిహెచ్ అభివృద్ధి సొసైటీ ముందుకెళుతోందన్నారు. భవిష్యత్తులో.. జిజిహెచ్ ను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సభ్యులు, వైద్య సిబ్బందిని కోరారు.

### అన్ని విభాగాల పరిశీలన..

అనంతరం.. జిజిహెచ్ లోని అన్ని విభాగాల వైద్యాధిపతులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఆయా విభాగాల్లో అవసరమైన వసతులు, సదుపాయాలు, వైద్య పరికరాలు, వైద్య సిబ్బంది తదితర అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అజెండా మేరకు.. అన్ని విభాగాలలో పూర్తి వివరాలను చర్చించిన అనంతరం జిజిహెచ్ లో అవసరమైన వైద్య పరికరాల కోసం రూ3.5 కోట్ల విలువైన పరికరాలను కొనుగోలు ప్రతిపాదనలకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. ఇప్పటికే.. పురోగతిలో ఉన్న పలు అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబందిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముందుగా జిజిహెచ్ సూపరింటెండెంట్ రిమ్స్ హాస్పిటల్ ప్రోగ్రెస్ పై పిపిటి ప్రెజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు. 50 వ హెచ్ డి ఎస్ మీటింగ్ లో తీసుకున్న యాక్షన్ టేకెన్ రిపోర్ట్ ను వివరించారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.కెఎస్ఎస్ వెంకటేశ్వర రావు, రిమ్స్ ఎస్డీసీ రంగస్వామి,జిజిహెచ్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ జమున,సిఎస్ ఆర్ఎంఓ డా.వై. శ్రీనివాసులు, ఏపీ ఎంఎస్ఐడీసీ ఇఇ ఎ. వెంకటేశ్వర రెడ్డి, ఏపీ వివిపి డిసిహెచ్ఎస్ డా.వై. హిమదేవి, నర్సింగ్ సూపరింటెండెంట్ వెంకట రమణమ్మ, తదితర హెచ్.డి.ఎస్. సభ్యులు, అన్ని విభాగాల వైద్యాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ద్వారా వరి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సాధారణ, గ్రేడ్-ఏ వరి రకాలు కొనుగోలు చేస్తారు. 2025%-%26 ఖరీఫ్ సీజన్ ప్రస్తుత కనీస మద్దతు ధర సాధారణ రకం క్వింటాలకు రూ.2,369, గ్రేడ్-ఏ రకం క్వింటాలకు రూ.2,389 గా నిర్ణయించారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, కనీస మద్దతు ధరకు విక్రయించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు దళారులచేత మోసపోకుండా ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు రైతు సేవ కేంద్రాల ద్వారా కొనుగోలు చేయుటకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 22 కేంద్రాలు ఏర్పాటు చేశారు. అందులో బి.కోడూరు, ఖాజీపేట, బ్రహ్మంగారిమట%శీ%, పోరుమామిళ్ల, చక్రాయపేట, ప్రొద్దుటూరు, చాపాడు, రాజుపాళెం, చెన్నూరు, మైదుకూరు, చింతకొమ్మదిన్నె, సిద్దవటం, దువ్వూరు, శ్రీ అవదూత కాశినాయన, జమ్మలమడుగు, వల్లూరు, కడప, వేంపల్లి, కమలాపురం, ఒంటిమిట్ట, పెండ్లిమర్రి, ఎర్రగుంట్ల రైతు సేవా కేంద్రాలలో వరిని విక్రయించుకోవచ్చని జేసీ తెలిపారు. అయితే ఈ-క్రాఫ్, కేవైసీ ద్వారా తమ పేర్లను నమోదు చేయించుకున్న రైతులు మాత్రమే కొనుగోలుకు అర్హులని తెలిపారు. రవాణా ఖర్చును రైతు స్వయంగా ఏర్పర్చుకోవాలి వాటిని ప్రభుత్వం తిరిగి రైతు ఖాతాలో జమ చేస్తారు.

## కార్తిక దీపకాంతులతో... వెల్లాలలో జ్వాలా తోరణం



**రాజుపాళెం, మేజర్ న్యూస్:** కార్తిక పౌర్ణమి సందర్భంగా వెల్లాలోని శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణం లో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన జ్వాలాతోరణం తో వెలుగొందింది చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున మహిళా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు పక్కనే ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కార్తీక దీపాలు వెలిగించారు శ్రీ భీమలింగేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు పార్వతి దేవి అమ్మవారికి పూజలు నిర్వహించారు ఉదయం నుండే శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయాల్లో భక్తుల రాకతో సందడి నెలకొంది ప్రతి గ్రామాన ఎంతో విశిష్టత కలిగిన కార్తీక పౌర్ణమిని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు శివాలయాల్లో కార్తీక దీపాలు వెలిగించి మహిళలు తమ భక్తిని చాటుకున్నారు వెల్లాలలో జరిగిన జ్వాలాతోరణం లో ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి సుంకు గారి నరసింహారెడ్డి ఆలయ సీనియర్ అసిస్టెంట్ రామమోహన్ అర్చకులు చలపతి శేషయ్య తదితరులు పాల్గొన్నారు

## పెద్ద దర్గా ఉరుసుకు పటిష్ట బందోబస్త్ ఏర్పాటు



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** కడప నగరంలో బుధవారం నుంచి మొదలైన అమీన్ పీర్ పెద్ద దర్గా ఉరుసు ఉత్సవాలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. బుధవారం దర్గాలో జరుగుతున్న ఉరుసు ఉత్సవాల ఏర్పాట్లను దర్గా నిర్వాహకులు, పోలీసు అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. సుమారు 400 మంది పోలీసు సిబ్బందితో, 200 సీసీ కెమెరాల నిఘాతో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిఘా ఉంచినట్లు తెలిపారు. మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగా మహిళా సిబ్బందిని నియమించామని అన్నారు . ఉరుసు ఉత్సవాలలో భాగంగా నగరంలో ఎక్కడ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ అన్నారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్పీ ఎన్. సుధాకర్, కడప డి.ఎస్పీ ఎ.వెంకటేశ్వర్లు, నగరంలోని సి.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగ తగిలి వ్యక్తి మృతి



**కాశినాయన, మేజర్‌న్యూస్:** పొలంలోకి వస్తున్న అడవి జంతువుల భారీ నుండి పంటలు కాపాడుకునే ప్రయత్నంలో వేసిన విద్యుత్ తీగలు తగిలి వరికుంట్ల జయన్న అనేవ్యక్తి మృతిచెందారు. కాశినాయన మండలం వరికుంట్ల గ్రామానికి చెందిన వరికుంట్ల జయన్న అనే వ్యక్తి తన పొలంలో అడవి జంతువుల నుండి పంటలు కాపాడుకునేందుకు బీడు భూమిలో గుంతలు తీసి కట్టలు ఏర్పాటు చేసి, విద్యుత్ తీగలు తగిలించే క్రమంలో విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. విషయాన్ని గమనించిన స్థానికులు తెలుసుకున్న బంధువులకు సమాచారం అందించారు. ఈవిషయమై కాశినాయన పోలీసులకు బంధువులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు వచ్చి పరిశీలించి విచారణ చేస్తున్నారు.

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



ఖాజీపేట, మేజర్‌న్యూస్ : మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేయటం దుర్మార్గమని వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పివి రాఘవరెడ్డి అన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ, కార్యక్రమం వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పీవీ రాఘవరెడ్డి,వైసిపి మండల పార్టీ అధ్యక్షులు మురళిమోహన్ రెడ్డి అధ్యక్షతన మండలంలోని అప్పనపల్లి పంచాయతీ మల్లాయపల్లె గ్రామంలో బుధవారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మెడికల్ కళాశాలలో పేద, మధ్యతరగతి వర్గాల పిల్లలకు వైద్యం, విద్య అందుబాటులోకి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ ఆలోచనతో వారు వైద్య, విద్యకు దూరమవుతారని గ్రామాల్లో అవగాహన కల్పించడం కోసమే ఈ కోటి సంతకాల సేకరణ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ వెంకటసుబ్బయ్య, త్రిపురవరం వినోద్ కుమార్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, గుమ్మ నాగేశ్వర్ రెడ్డి, కూనవారిపల్లె సుబ్బారెడ్డి, దుగ్గిరెడ్డి కొండారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా మహిళలు దీపాలతో ప్రత్యేక పూజలు



**బద్వేల్ రూరల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ నియోజకవర్గం పరిధిలోని సిగిలేర్ బ్రిడ్జి వద్ద కార్తీక పౌర్ణమి సందర్భంగా కార్తీక దీపం విపిఆర్ స్నానాల ఘాట్ దగ్గరబుధవారంతెల్లవారుజామున నుండి మహిళా భక్తులు మరియు అయ్యప్ప స్వామి మాల దారులు భారీగా వచ్చి పుణ్య స్నానాలు ఆచరించి, సగిలేరు లో దీపాలు వదులుతూ,ఆధ్యాత్మికంగా, ఆనందంగా ఉండటం చూసి చాలా సంతోషపడ్డాము. ఘాటును సందర్శించుకున్న భక్తులు మాట్లాడుతూ బద్వేల్ పట్టణ పరిసర ప్రాంతాలలో కార్తీకమాసములో నదీ తీరంలో పూజల నిర్వహించుకునేందుకు సరైనపుష్కర ఘాట్ లేకపోవడంతో గొడుగునూరుకు చెందిన వైసీపీ నాయకుడు వంకల పోలిరెడ్డి బ్రదర్స్ తమ సొంత నిధులతో సాగిలేర్ బ్రిడ్జి సమీపంలో పుష్కర ఘాటును ఏర్పాటు చేశారు. పుష్కర్ ఘాటు ఏర్పాటు చేయడంతో కార్తీకమాసం లో మహిళా భక్తులు అయ్యప్ప స్వామి దీక్షపరులు పుష్కర ఘాటు సమీపంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు వారి వారి కష్టాలు తొలగిపోవాలంటే కార్తీకదీపం పుష్కర ఘాటులో వదులుకొని పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా అయ్యప్ప స్వామి మాలధారణ భక్తులు వేకువ జామునుంచి స్నానాలు ఆచరిస్తున్నామన్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా వచ్చిన భక్తులకుఅన్నప్రసాదం, అయ్యప్పలకు బిక్ష ఏర్పాటు ను ఉదయం దున్నుతల యల్లారెడ్డి రామకృష్ణపురం, మధ్యాహ్నం బీరం చంద్రారెడ్డి, కుటుంబ సభ్యులు రామస్వామి పల్లి వీరపాట్లు చేయడం పట్ల భక్తులు వారికి ధన్యవాదములు తెలిపారు. పుష్కర ఘాటు నందు స్నానాలు ఆచరించేందుకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గొల్లపల్లి, యాపరాపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండలంలోని గొల్లపల్లి మరియు యాపరాపల్లి గ్రామాలలో మండల వ్యవసాయ ఆదికారి బాల గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఇ.బాల గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు నూతన పద్దతులను అవలంబించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించాలని కోరారు. రైతులు పొలాలల్లో నీటిని నిల్వ లేకుండా అధికం గా ఉన్న నీటిని బయటకు పంపించాలని సూచించారు. పంటలో నీరు నిల్వ ఉంటే 19:19:19 లేదా 13:0:45 మరియు తెగులు మందులు వాడాలని సూచించారు ప్రతి రైతు క్రిమి సంహారక మందుల వాడకం తగ్గించి అవసరం మేరకే సూచించిన పరిమాణం మేరకే వాడుకోవాలి అన్నారు.

## ప్రొద్దుటూరు శివాలయాలలో కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాలా తోరణం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కార్తీక పౌర్ణమి మహోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ప్రొద్దుటూరు శివాలయాలలో ఘనంగా జ్వాలాతోరణం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అగస్త్యేశ్వరాలయం, రామలింగేశ్వర స్వామి వారి ఆలయం, రాజీవ్ సర్కిల్ లోని పురాతన శివాలయం, బొల్లవరం శివాలయం, అమృతేశ్వరాలయం లో ఆలయ మూల విరాట్టు లైన శివ పార్వతులకు, సుబ్రమణ్య, విఘ్నేశ్వర స్వామి వారికి విశేష గో క్షీర, పంచామృత అభిషేకాలు, పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం జ్వాలాతోరణం కార్యక్రమం నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కాగా మహిళలు విశేషంగా కార్తీక దీపాలు సమర్పించారు.

## కోటి సంతకాలతో ప్రైవేటీకరణను అడ్డుకుందాం

### జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విధానాన్ని కోటి సంతకాలతో అడ్డుకుందామని, ప్రజా వ్యతిరేక పాలన పట్ల ఖండిస్తామని వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని బక్కన్నగారిపల్లి గ్రామంలో ప్రతి గడప వద్దకు వెళ్లి ప్రజల నుంచి సంతకాల సేకరణ చేశారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మెడికల్ కాలేజీల నిర్వహణ బాధ్యత ప్రైవేట్ పరం చేయడానికి ఖండిస్తూ.. సంతకాల ద్వారా వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ గత వైఎస్ఆర్సీపి పాలనలో మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైద్య, విద్యా రంగానికి పెద్ద పీట వేసిందన్నారు. అందుకు అనుగుణంగా సుపరిపాలన అందించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా, పేదల పట్ల చిత్తశుద్ధితో వైద్య విద్యను అందుబాటులోకి తెచ్చేందుకు 17 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు కృషి చేశారన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం పిపిపి విధానాన్ని తెచ్చి, ఆ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తోందని, దీంతో పేద విద్యార్థులకు వైద్య విద్య, పేద ప్రజలకు ఉచిత వైద్యం దూరమయ్యే అవకాశం ఎంతైనా ఉందన్నారు. వీటి పట్ల ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందని, లేకుంటే భవిష్యత్ తరాలకు నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లయ్య, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షుడు ఆర్ఎల్వీ ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా, ఎస్టీ సెల్ జిల్లా మెంబర్ బుక్కే శ్రీను, ఎస్టీ సెల్ కన్వీనర్ రవి నాయక్, ఎంపిటిసి వరాలు, నాయకులు శ్రీరాములు, నాగసుబ్బయ్య, బయన్న, చౌడయ్య, రామాంజీ, రమేష్, అంజీ, నారాయణ, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

## సత్య సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల ప్రతిభ రాష్ట్రస్థాయి గుర్తింపు



**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య ఆశీస్సులతో నిర్వహిస్తున్న పుట్టపర్తిలోని శ్రీ సత్య సాయి హయ్యర్ సెకండరీ స్కూల్లో ఆధ్యాత్మిక విభాగం మరియు విద్యా విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఎగ్జిబిషన్ కార్యక్రమంలో బద్వేలు శ్రీ సత్యసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థినులు రాష్ట్రస్థాయి ఎంపికలోచోటునుదక్కించుకున్నారు.ఈ విజయంపై పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థినులకు ఆశీస్సులు అందజేశారు.విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత, భగవాన్ దివ్య కృప ఫలితంగా ఈ గౌరవం లభించిందని పాఠశాల ప్రతినిధులు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో విజయాలు సాధించాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలు ఆకాంక్షించారు.

**NAME CHANGE**

PUTHA PAVANI, W/o. VEERAPUREDDI SUBBAREDDY, Residing at D.No.1-2, Bapana palli, Shakarajupalle, Sidhout(M), YS.R. District, A.P-516213 and her name has been changed to PUTHA PAVANI, (New Name) pre viously called VEERAPUREDDI SUPRAJA (Old Name)

# నూతన దేవాలయలకు నిర్మాణ పనులకు భూమి పూజ

### పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి

**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం తొండూరుమండలంలోని భద్రంపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీరాముని దేవాలయం మరియు గంగమ్మ దేవాలయం నిర్మాణ పనులకు భూమి పూజ మహోత్సవం అత్యంత పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి మండల నాయకుల ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులివెందుల టిడిపి ఇంచార్జ్ శ్రీ బీటెక్ రవి హాజరై, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గం లో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కటిగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, పులివెందుల ప్రజలు ఆదరణతో రానున్న మున్సిపాలిటీ ఎలక్షన్లలో టిడిపి జెండా ఎగరవేస్తామని, అందుకు ప్రజలు కూడా సంపూర్ణంగా మద్దతు తెలుపుతున్నారని, ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుంది కాబట్టే ప్రజలు కూటమి



ప్రభుత్వానికి బ్రహ్మారథం పట్టడం జరుగుతుందన్నారు.?ఈ కార్యక్రమంలో తొండూరు మండల టిడిపి ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి, భద్రంపల్లె టిడిపి నాయకులు నాగేశ్వర రెడ్డి, ఇతర కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# ఒక ప్రాణం కాపాడి - కుటుంబాన్ని నిలబెట్టిన పోలీసులు

### సెకండ్లలో ప్రాణం కాపాడారు - శభాష్ పోలీస్ అంటున్న ప్రజలు - జీవితం విలువైనదని చైతన్యం కల్పించిన - ఎస్సై పెద్ద ఓబన్న..

**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో చోటు చేసుకున్న సంఘటన ఒక ప్రాణాన్ని నిలబెట్టి పోలీసుల మానవతా వైఖరికి చక్కని నిదర్శనమైంది, గ్రామానికి చెందిన షేక్ రసూల్ (వయసు సుమారు 36) కుటుంబ సమస్యలతో మనోవేదనకు గురై, గంగాయపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే ట్రాక్‌పై పడుకుని ఆత్మహత్యకు యత్నించాడు, ఈ సమాచారం స్థానికులకు అందగానే, వెంటనే అది వల్లూరు పోలీస్ స్టేషన్ కు చేరింది, ఎస్సై పెద్ద ఓబన్న ఆదేశాల మేరకు పోలీసులు అంజి ప్రసాద్, సురేంద్ర తక్షణమే స్పందించి ఘటనాస్థలికి పరుగెత్తారు, రైలు రాకకు నిమిషాల వ్యవధిలో రసూల్‌ను ట్రాక్‌పై నుండి పైకి లేపి కాపాడారు, వారి వేగవంతమైన స్పందనతో ఒక మనిషి ప్రాణం నిలిచింది, కుటుంబ సభ్యులు ఫంక్షన్‌కు రాలేమని చెప్పడంతో మనస్థాపానికి గురైన రసూల్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నాడని పోలీసులు తెలిపారు, వెంటనే రసూల్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి కుటుంబ సభ్యులను పిలిపించి మాట్లాడించారు, ఎస్సై పెద్ద ఓబన్న ప్రస్తుతం కార్తీక పౌర్ణమి సందర్భంగా పుష్పగిరిలో బందోబస్తు బాధ్యతల్లో ఉన్నప్పటికీ, చరవాణి ద్వారా రసూల్‌తో మాట్లాడి మానసిక స్థైర్యం కల్పించారు, జీవితం చాలా విలువైనది. సమస్యలు వస్తే చర్చించుకోవాలి, వాటి నుండి తప్పించుకోవడం కాదు అని రసూల్‌కు, అతని కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు, అంతేకాక, ఎలాంటి కష్టాలు వచ్చినా



వాటిని ఎదుర్కోవడానికి ధైర్యం అవసరమని, పోలీసులు ఎప్పుడూ ప్రజలతో ఉంటారని ఆయన తెలిపారు, ఆత్మహత్య అనేది ఎప్పటికీ పరిష్కారం కాదని ప్రజలకు సందేశమిచ్చారు, ఈ సంఘటనకు సంబంధించిన సమాచారం వ్యాప్తి చెందగానే, మండల ప్రజలు వల్లూరు పోలీసుల ధైర్యం, చాకచక్యం, మానవతా దృక్పథాన్ని ప్రశంసిస్తూ శభాష్ పోలీసులు అంటూ కొనియాడుతున్నారు, ఒక ప్రాణాన్ని కాపాడడమే కాదు, ఆ కుటుంబానికి కొత్త జీవం ఇచ్చిన వల్లూరు ఎస్సై పెద్ద ఓబన్న, పోలీసులు అంజి ప్రసాద్, సురేంద్ర ల మానవతా చర్యకు కృతజ్ఞతలు అంటున్న మండల ప్రజలు..

# కార్తీక పౌర్ణమి- దివ్య కాంతుల పండుగ

### మిట్టమల్లేశ్వరుని, అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ అవినాష్ రెడ్డి

### ఘన స్వాగతం పలికిన ఆలయ చైర్మన్ ఆలయ నిర్వాహకులు

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో బుధవారం కార్తీక మాసం కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి కి అమ్మవారికి కుంకుమార్చన తదితర విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెల్లవారుజామున నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభిషేకాలు బిల్వార్చనలు భస్మాభిషేకాలు తదితర పూజ కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు శివ రుద్రాల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని గ్రూప్ ఆఫ్ టెంపుల్ చైర్మన్ సుధీకర్ రెడ్డి ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఆహ్వానం మేరకు ఎంపీ అవినాష్ రెడ్డి, మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, దుష్యంత్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ లు హాజరయ్యారు. ముందుగా వేద పండితులచే గజమాల దుశాల్వతో సత్కరించి కుంభ కలిశా స్వాగతం పలికి ఆలయ ప్రదక్షిణ నిర్వహించి శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామిని దర్శించుకుని అభిషేకాలు విశేష పూజలు నిర్వహించి మిట్టమల్లేశ్వర స్వామి దీవెనలు అందుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ప్రతి ఇంటిలో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో దీప కాంతులతో పరమేశ్వరుని అనుగ్రహం కలగాలని కోరుకోవడం తెలిపారు.కార్తీక పౌర్ణమి కేవలం ఒక తిథి కాదు, అది భక్తి భావం నదిలా పొంగే ఒక పవిత్ర ఘడియ. హిందూ ధర్మ శాస్త్రాల ప్రకారం, చంద్రుడు తన పూర్ణ కళతో వెలిగే ఈ రోజు, దేవతలు సైతం గంగా నదిలో స్నానం చేసి శివుడిని ఆరాధించే పుణ్య దినం. ఆకాశం నిండుగా చల్లని వెన్నెల, భూమి నిండుగా వెచ్చని దీపాల కాంతి... ఈ రెండింటి కలయికతో సృష్టి మొత్తం పండుగ శోభను సంతరించుకుంటుంది. ఆలయాలలో శివనామ



స్మరణ, గంగా, గోదావరి వంటి పవిత్ర నదీ తీరాలలో వేలాది దీపాలు నీటిపై తేలుతూ, మనసులోని అజ్ఞానాన్ని చీల్చి, జ్ఞాన కాంతులను నింపుతాయి. ప్రతి మట్టి ప్రమిద చెడుపై మంచి సాధించిన విజయాన్ని గుర్తు చేస్తూ, మన జీవితంలో కొత్త వెలుగులు రావాలని ఆకాంక్షిస్తుంది. కార్తీక పౌర్ణమి, చీకటిని తోలగించి, ఆశల వెలుగులను వెలిగించే ఒక అపురూపమైన ఆరాధన అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు, పొట్టిపాటి మాధవాచారి, కాంబోజి మల్లికార్జున ,ఆలయ ఈవో రమణ,కౌన్సిలర్ కోడి రమణ, అంబకపల్లి బాబు, అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, జస్వంత్ నాని, వై సి పి నూర్ బాష సంఘ అధ్యక్షుడు ఓ రసూల్,రెడ్డి సురేంద్ర, ఎండోమెంట్ అధికారులు ఆలయ నిర్వహకులు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# మోపురి భైర్వేశ్వర స్వామి బిటెక్ రవి, లతా రెడ్డి ప్రత్యేక పూజలు



**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** కార్తీక పౌర్ణమి పవిత్ర పర్వదినం సందర్భంగా, బుధ వారం వేముల మండలంలోని నల్లచె రువు పల్లె వద్ద కొలువై ఉన్న శ్రీ మోపురి భైర్వేశ్వర స్వామి దేవాలయంలో బీటెక్ రవి ఆయన సతీమణి లతా రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.లి వాటిలో భాగంగా ముందుగా ఆలయ నిర్వాహకులు బీటెక్ రవి దంపతులను ఆహ్వానించి, వేద పండితులచే బైరవే శ్వరునికి పంచామృ తాభిషేకం సహస్రనామార్చన కార్తిక దీపాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా క్రిటెక్ రవి మాట్లాడుతూ ముందుగా ప్రతి ఒక్కరికి కార్తిక పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుతూ, ఆ పరమేశ్వరుని దీవెనలతో ప్రతి ఇంట సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అదేవిధంగా చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని భగవంతుని వేడుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు గ్రామ ప్రజలు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల పుస్తకాలను వైయస్ మనోహర్ రెడ్డికి అందించిన కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో వైయస్ మనోహర్ రెడ్డి కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి వైసిపి శ్రేణుల ఆధ్వర్యంలో వార్డులలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమ పుస్తకాలను బుధవారం పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి నివాసంలో అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు తదితర ప్రాంతాలలో ప్రజలతో స్వచ్ఛందంగా సంతకాలు చేయించి 9 పుస్తకాలను వైయస్ మనోహర్ రెడ్డి కి అందజేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుపై దెబ్బ కొట్టే విధంగా మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ చేసిన ఈ సంతకాల పుస్తకాలలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సంతకాలు చేసి వారి ఫోన్ నెంబర్లు కూడా వేయడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీలు 17 నిర్మిస్తే, చంద్రబాబు నాయుడు వాటిని ప్రైవేటీకరణ చేసి విద్యార్థుల జీవితాలపై దెబ్బ కొడుతున్నారన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు ఈ కోటి సంతకాల పుస్తకాలను చూసి అయినా, ఎంత తిరుగు బాటు ఉందో గ్రహించి ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలనిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శ్రీరామ సుబ్బయ్య, రమేష్, దాసు, చంద్ బాషా,అరుణ్ కుమార్ రెడ్డి, బాను ప్రకాష్,రమణ రెడ్డి,నాని,సుబ్బారెడ్డి, సోముడు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా కార్తీక దీపకాంతులు వెలుగలి

### ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ప్రతి ఇంటా కార్తీక దీపకాంతులు వెలుగులు నింపాలని, హరిహరాదుల ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థిస్తూ శాసనమండలి సభ్యులు భూమిరెడ్డిరామగోపాల్ రెడ్డి ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన కార్తీక మాస ప్రాముఖ్యతను విషయాలను వివరిస్తూ ప్రతి ఇంట్లో కార్తీక మాసంలో దీపాల కాంతులు నింపడం అనేది ఒక పవిత్రమైన ఆచారం, ఇది ఇంట్లో భక్తి వాతావరణాన్ని పెంచుతుంది, అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదిస్తుంది. కార్తీక మాసంలో తులసి కోట, ఉసిరి చెట్టు వద్ద, మరియు ఇళ్లలో దీపాలు వెలిగించడం శ్రేయస్కరమని చెబుతారు. ఆలయాల్లో, తులసి కోట వద్ద, మరియు ఇళ్లలో దీపాలు వెలిగించడం ఒక ముఖ్యమైన సంప్రదా యమని,తెలిపారు.

## నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎంపీ అవినాష్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు బేతాళ చర్చి సమీపాన పెనుగొండ చిన్న ఏర్పాటుచేసిన నూతన వాటర్ ప్లాంట్ ను జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి పులివెందుల మున్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర రెడ్డి, దుష్యంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వార్డు కౌన్సిలర్ శ్యామల నర్సారెడ్డి ల చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యకరమైన శుద్ధినీటిని అందించాలని,ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని,ఫ్లోరైడ్ రహిత నీరు త్రాగడం వలన వ్యాధులు దరిచేరవని,నీరు కలుషితం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.ఈ చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవచ్చునాని వాటర్ ప్లాంట్ యజమాని పెనుగొండ చిన్న కు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వీరారెడ్డి, నూరు భాష సంఘ అధ్యక్షుడు ఓ రసూల్, అర్జున్, వెంగళ రాయుడు, వంశీ, మహేంద్ర, రాజా, కులయప్ప, వార్డు ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విశ్వవిద్యాలయ వసతి గృహాల తనిఖీలో.

### వి.సి. ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్



**వై. వి. యు.,.. పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ బుధవారం ఉదయం బాలురు, బాలికలవసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.వసతి గృహాలలో తయారవుతున్న ఆహార పదార్థాలు రుచికరంగా ఉంటున్నాయా? లేదా? అంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అల్పాహారాన్ని పరిశీలించారు. వంటి గది పరిసరాలను చూశారు. డైనింగ్ హాల్లో విద్యార్థులు అల్పాహారం తింటుండగా వీసీ వారివద్దకు వెళ్లి మాట్లాడారు. వసతిగృహాల్లో పని చేసేవారు విధులను ఎంతో బాధ్యతతో నిర్వర్తించాలన్నారు.ఇలానే ఆకస్మిక తనిఖీలు ఉంటాయని తెలిపారు.

## 2026 - 27 ఆర్థిక సంవత్సరానికి ఉపాధి పనులు గుర్తింపు

### - ఉపాధి కూలీలకు ఈకేవైసీ పూర్తి చేయాలి

### - మండల అభివృద్ధి అధికారి జె. సుబ్బారెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను 2026-27 సంవత్సరములు గాను కూలీలను గుర్తించాలని మండల అభివృద్ధి అధికారి జె. సుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుధవారము స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని ఎంపీడీవో సభ భవనంలో ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ మండలంలో ఉపాధి హామీ కూలీలకు ప్రతి ఒక్కరికి ఈకేవైసీ పూర్తి చేయించాలని సిబ్బందికి తెలిపారు. అలాగే వేసవి కాలానికి ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలని తెలిపారు. సామాజిక తనకి కి ప్రతి ఒక్కరూ రికార్డులతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పండ్ల తోటలు పెంపకం కోసం లబ్ధిదారుల గుర్తింపు కొరకు ఇంటింటి సర్వే సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో లక్ష్మీనారాయణ, ఈసీ ఇందిరా ప్రియాంక,టెక్నికల్ అసిస్టెంట్లు,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# విచక్షణా రహితంగా ఎరువులు వాడకం మానవాళి మనుగడకే ముప్పు..!

### - భూమాత రక్షణ ఎరువుల వినియోగం పైన రైతులకు అవగాహన .. - ఎరువులవినియోగాన్నితగ్గించండి.

### - సహాయవ్యవసాయసంచాలకులు వెంకటసుబ్బయ్య ..



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** రైతులువిచక్షణా రహితంగా ఎరువులు వాడకం మానవాళి మనుగడకే ముప్పుఅని భూమాత రక్షణ కోసంఎరువుల వినియోగం రైతులకుఎరువులవినియోగాని తగ్గించాలనిసహా యవ్యవసాయ సంచాలకులు వెంకటసుబ్బయ్య తెలిపా రు. బద్వేలు పట్టణంలోని స్థానిక శ్రీ శక్తి ఆవరణలోబుధవారం ఎరువుల విక్రయదారులు, రైతులు ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతు సేవా కేంద్రాల సిబ్బందితో భూమాత సంరక్షణ కార్యక్రమంలో భాగంగా ఎరువుల వినియోగం పైన స్థానిక బద్వేలు మండల వ్యవసాయ అధికారి అరుణ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బద్వేలు వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ భూమాత రక్షణ కార్యక్రమంలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా ఎరువుల వినియోగాన్ని మరియు అవసరమైన మేరకు మాత్రమే ప్రోత్సహించే దిశగా ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయి అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఎరువుల సబ్సిడీ కొరకై దేశవ్యాప్తంగా 1,50,000 కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తుందని రైతులు విచక్షణారహితంగా ఎరువులు వాడకం ద్వారా భూ మాత రక్షణ కరువైందని తద్వారా మనుషుల ఆరోగ్యం అనారోగ్యంగా మారుతుందని శాస్త్రవేత్తలు నిర్దేశించిన మోతాదులో ఆయా పంటలలో వినియోగం జరగాలని దీనిపైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని డివిజన్ పరిధిలోని ఎరువుల విక్రయదారులకు తెలియజేశారు అదేవిధంగా రైతులు పండించే పంటలకు మోతాదుకు మించి ఎరువులు వాడినట్లయితే ఎటువంటి ప్రయోజనం జరగదని తద్వారా రైతులకు పెట్టుబడి పెరుగుతుందని అదేవిధంగా ప్రభుత్వానికి సబ్సిడీ కొరకై కేటాయించిన నిధులు పెరుగుతాయని అదే విధంగా ఎరువులు విక్రయిదారులు రైతులకు ఇచ్చే ఎరువులను బయోమెట్రిక్ అథెంటికేసన్ ద్వారా కావాల్సిన రైతులకు అవసరమైన మోతాదుకు మాత్రమే ఎరువులు అందజేయాలని వాటికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఎరువుల డీలర్స్ ను ఉద్దేశించి తెలిపారు. అదేవిధంగా ఎరువుల వినియోగాన్ని తగ్గించి భూమాత ను రక్షించాలని రైతులను ఉద్దేశించి తెలిపారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటల యాజమాన్య పద్ధతులు మరియు ఆచరించవలసిన విషయాలను క్లుప్తంగా వివరించడం జరిగింది తద్వారా రైతులకు పెట్టుబడి తగ్గి ఆదాయం పెంచే దిశగా రసాయనిక ఎరువుల వాడకాన్ని పూర్తిగా తగ్గించే దిశగా రైతులకు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి మరియు రైతు సేవా కేంద్రాల సిబ్బందికి తెలియజేయడం జరిగింది.అదేవిధంగా ప్రకృతి వ్యవసాయం ద్వారా వంటలు పండించిన రైతుల ద్వారా వారు సాగు చేసే వ్యవసాయ విధానాలు పద్ధతుల గురించి ఇతరులకు పూర్తి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు అరుణ,రామకృష్ణయ్య ,విజయరావు,రమేష్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎరువుల వికయదారులు, రైతు సేవ కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో మార్మోగుతున్న ఆలయాలు

### భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని పులివెందుల పట్టణ నియోజకవర్గ పరిధిలోని శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయం, కోతి సమాధి వద్ద ఉన్న కాశీ విశ్వేశ్వర ఆలయం, కడప రోడ్డు వద్ద ఉన్న శివాలయం, నామాల గుండు, పంచ లింగాల కోన, మోపురి భైరవేశ్వర స్వామి ఆలయం, కోన గవేశ్వర స్వామి ఆలయాల చైర్మన్ ల నిర్వాహకుల ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయగా, ఆలయ ప్రాంగణంలో భక్తులు శివపార్వతుల కళ్యాణం లో శివనామ స్మరణతో మారుమోగాయి, ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుండే భక్తులు ఆలయాలకు చేరుకుని కార్తీక దీపాలు వెలిగించి పరమశివునికి అభిషేకాలు అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ పరమశివుని దర్శించుకుని తమ తమ మొక్కులు చెల్లించి ఆశీర్వచనాలు అందుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నవంబర్ 11న పురపాలక షాపింగ్ కాంప్లెక్స్ గదుల వేలం పాట

### పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పురపాలక సంఘమునకు చెందిన వివిధ షాపింగ్ కాంప్లెక్స్ లను మూడు సంవత్సరముల పాటు అద్దె ప్రాతిపదికన ఇచ్చుటకు నవంబర్ 11న బహిరంగ వేలంపాట నిర్వహిం చబడునని పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు పేర్కొన్నారు. బుధవారం పత్రికలకు అందించినటువంటి సమాచారం మేరకు గతంలో తెలుపబడిన నవంబర్ 7వ తేదీ వేలంపాట రద్దు చేయబడి నవంబర్ 11న నిర్వహించబడునని, ఆసక్తి కలవారు వేలమునందు పాల్గొనదలచిన అభ్యర్థులు పురపాలక సంఘ కార్యాలయం నందు 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకొనవలెనని, నియమ నిబంధనలు మరియు ఖాళీగా ఉన్న షాప్ రూముల వివరాలు తెలుసుకొనుటకు అభ్యర్థులు మున్సిపల్ కార్యాలయము నందు గల రెవెన్యూ అధికారులను సంప్రదించవలెనని తెలియజేశారు.

## కలసపాడు సగిలేరు పురాతన బ్రిడ్జి పునర్నిర్మాణం వెంటనే చేపట్టాలి.

### టీడీపి నాయకుడు మాజీ ఎంపీటీసీ కడియం రామ సుబ్బయ్య

**కలసపాడు:మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కలసపాడు పురాతన బ్రిడ్జి పునర్నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవాలని మండల ప్రజల ఆకాంక్ష మేరకు కలసపాడు నుండి గిద్దలూరు వెళ్లే ప్రధాన రహదారిలో సగిలేరు బ్రిడ్జి పునర్నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర మానవ వనరుల శాఖ విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కు కలసపాడు మండల ప్రజల కోరిక మేరకు మాజీ ఎంపీటీసీ సభ్యులు కడియం రామ సుబ్బయ్య బుదవారం మానవ వనరుల శాఖమంత్రి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రామసుబ్బయ్య మాట్లాడుతూ గత 40 సంవత్సరాల క్రితం నిర్మించిన సగిలేరు బ్రిడ్జి పైన సిమెంట్ రోడ్డు కొట్టుకుపోయి ఇనుప కడ్డీలు కనపడుతున్నందున సదరు బ్రిడ్జి నుండి వాహనదారులు అనేక సమస్యలు ఎదుర్కొంటు న్నందున, ప్రభుత్వ అధికారులు వెంటనే ప్రకాశం జిల్లా గిద్దలూరు ప్రాంతం నుండి కలసపాడు బ్రిడ్జి మీదుగా వాహనాలు రాకపోకలు కొనసాగిస్తు ఉన్నందున కడప జిల్లా, నెల్లూరు, చిత్తూరు, ప్రాంతాలకు వెళ్ళుటకు ఏకైక,బస్సు మార్గం గిద్దలూరు నుంచి రైలు ప్రయాణికులకు కూడా అనుకూల మైనందున కలసపాడు ప్రాంతం నుండి సుదూర ప్రాంతాలకు హైదరా బాద్, గుంటూరు, విజయవాడ వెళ్లే ందుకు కలసపాడు సగిలేరు బ్రిడ్జి పున ర్నిర్మాణం వెంటనే చేపట్టాలని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి మరియు రాష్ట్ర విద్యా శాఖ మంత్రిని నారా లోకేష్ కు విన్నవిం చామన్నారు .డిసెం బర్ 2,3,తేదీలలో పలు జిల్లాల నుంచి ప్రజలు కలసపాడు చర్చ్ తిరునాళ్ళకు వస్తుంటారు.



కాబట్టి వెంటనే చర్యలు తీసుకొని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసి చర్యలు చేపట్టాలని మరియు కలసపాడు మండలంలోని అభివృద్ధి చాలా అద్వానంగా ఉంద మంత్రి వర్యులు నారా లోకేష్ కు విన్నవించా మని కలసపాడు తెలుగుదేశం పార్టీ నాయకుడు మాజీ ఎంపీటీసీ సభ్యులు కడియం రామసుబ్బయ్య తెలిపారు.

# దేవరకోణలో ఆర్థిక పున్నమి మరియు భాగవత సప్తాహం ముగింపు వేడుకలు

**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని వెలిదండ్ల సమీపంలోని దేవర కోనలో కార్తీక పున్నమి వేడుకలలో ఉదయం మహిళలు పెద్ద ఎత్తున దీపాలు వెలిగించి పూజలు చేసి ఘనంగా నిర్వహించారు. అలాగే హరిహర క్షేత్రం లో గత నాలుగు నెలలుగా జరుగు తున్న ఛాథర్మ్య వ్రత దీక్ష బుదవారం అంగ రంగ వై భావంగా జరిగింది. కడప మరియు అనంతపురం జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భాగవత పండితులు భక్తులు తరలి వచ్చి పాల్గొన్నారు. వెలిదండ్ల శ్రీ మహాత్మ హైస్కూల్ విద్యార్థుల కోలాట ప్రదర్శన భక్తులను ఎంతగానో ఆకట్టు కొంది. అలాగే అక్కడికి వచ్చిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే యువతుల కలశ ప్రదర్శన దేవరకోనలో కోనకు వన్నె తెచ్చింది. భాగవత సప్తహ పఠనం లకు లక్షలాది కరపత్రం లను ఉచితంగా ముద్రిస్తున్న కంబగిరి జై నీ లక్ష్మీ నారాయణ కు శాలువా కప్పి పూలమాలలతో ఆయనను సత్కరించారు. ఆయనను సన్మానం చేసినవారు కర్ణ లీలాదరెడ్డి 250 మంది భాగవత పండి తులు తదితరులకు సన్మాన కార్యక్రమం చే పట్టారు. స్వామీజీల ఉపాన్య సాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో హరి హర



క్షేత్రం భాగవత భక్త సమాజం అధ్యక్షులు వెన్నపూస నారాయణరెడ్డి, దత్తారాజమునీంద్ర, పీఠాధిపతి ఈశ్వరయ్య స్వామి, మీడియా ఇంచార్జీ లు యాగంటి బాలకృష్ణారెడ్డి,రేనాటి నాగేశ్వర రెడ్డి,మాదురు శేషయ్య,రాఘవ రెడ్డి ,శ్రీనివాసులు నాయుడు, నాగేశ్వర రెడ్డి,అమర్నాథరెడ్డి, కార్పడెంట్ చిన్న హరి డ్యాన్స్ మాస్టర్ సుమలత, గ్రామాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# యోగివేమన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ను కలిసిన ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్రారెడ్డి

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కడప,- యోగి వేమన విశ్వవిద్యాలయ "ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ను "పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్రారెడ్డి" మర్యాద పూర్వకముగా కలిశారు. వైవియూ కు వచ్చిన ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి వీసీ ఆచార్య రాజశేఖర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి దిశగా తీసుకు వెళతారనే విశ్వాసం వ్యక్తం చేశారు. విద్యా రంగ ప్రజాప్రతినిధిగా మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మానస పుత్రిక అయిన వైవియు అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని గుర్తుకు తెచ్చారు. విశ్వవిద్యాలయం విద్యా, పరిశోధన పరంగా ముందుకు వెళుతోందని సంతోషం వ్యక్తం చేశారు. కార్య దక్షత గల వైస్ ఛాన్సర్ రావడం సంతోషకర పరిణామం అని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయంలో "హెల్త్ సెంటర్ నిర్మాణాలను పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాల్సి ఉందన్నారు. అలానే అకడమిక్ కన్సల్టెంట్లకు "110 జీవోను ఇంప్లిమెంట్" చేయాలని తెలిపారు. బోధన, బోధనేతర సిబ్బంది ప్రయోజనాలు వీలైనంత త్వరగా అమలయ్యేలా చూడాలన్నారు. వైస్ ఛాన్సర్



స్పందిస్తూ తప్పక చేస్తానని స్పష్టం చేశారు.

# మెడికల్ కాలేజీలను ప్రైవేటి కరిస్తే ప్రభుత్వానికి విద్యార్థి లోకం తిరుగుబాటు తప్పదు..!

**- పీపీపీ విధానాన్నినిరసిస్తూఎఐస్ఎ - ఆధ్వర్యంలో సంతకాల సేకరణ.. - ఎఐస్ఎ కడప కన్వీనర్ బి, అనిల్ హెచ్చరిక..**

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వంమెడికల్ కాలేజీలను ప్రైవేటి కరిస్తే ప్రభుత్వానికి విద్యార్థి లోకం తిరుగుబాటు తప్పదు.ఎఐస్ఎ కడప కన్వీనర్ బి, అనిల్‌హెచ్చరించారు.ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రయివేటి కరణ చెయ్యడం సరికాదని ప్రభుత్వ తీరును నిరసిస్తూ నేడు గౌతమ్ జూనియర్ కాలేజీ లో బైపీసీ విద్యార్థులతో సంత కాల సేకరణని నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా ఎఐస్ఎ కడప కన్వీనర్ బి, అనిల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వంలో వచ్చిన 17 మెడికల్ కాలేజీలను మేము నడపలేము అంటూ పబ్లిక్ ప్రయివేట్ పాట్నర్ షిప్ (పీపీపీ ) ఆధ్వర్యంలో చేర్చడం. సరైనది కాదు అని అన్నారు తల్లి గర్భంలో వున్నా శిశువు పుట్టే వరకు మేము వైద్యాన్ని. అందజేస్తున్నామని ఆరోగ్యానికి పెద్ద పీఠం వేస్తున్నామని చెప్పిన కూటమి ప్రభుత్వం మనిషి పుట్టిన దగ్గర నుండి చచ్చే వరకు వైద్యం అవసరమే అనే విషయం ఎలా మరిచారని వారన్నారు ప్రయివేట్ వ్యక్తులు మెడికల్ కాలేజీలను దారదత్తమ్ చేస్తే వారు అక్కడ వున్న వనరులు వాడుకుని నాశిరకమైన మెడిసిన్ తయారు చేసే విదానాలు ఉన్నాయని అప్పుడు ప్రజలు పూర్తిగా అనారోగ్యం పాలయ్యే స్థితి ఏర్పడుతుందని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవ్వుతారని వారన్నారు. ఇది ఇలా ఉంటే చంద్రబాబు నాయుడు గారు ఇప్పటికే పూర్తి అయిన 7 మెడికల్ కాలేజిల్లలో నేషనల్ మెడికల్ కౌన్సిల్ వచ్చి అక్కడ సీట్లు కేటాయించి




వెళ్లారని విద్యార్థులు వైద్య విద్యని అభ్యశిస్తున్నారని. ఇదే తరుణం లో పులివెందుల మెడికల్ కాలేజీలో కేటాయించిన 50 సీట్లకి సంబందించిన బెంచ్ లను ఇంకా విలువైన సామాగ్రిని ఉన్నతధికారులకు చెప్పి సామాగ్రిని తరలింప చెయ్యడం నేను దార్శనీకున్ని అని చెప్పుకుని సీఎం గారికి ఇది సరైన పద్ధతి కాదని వారు అన్నారు వెంటనే కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన పీపీపీ విధానాన్ని %+ూ% నెంబర్ 590 ని రద్దు చెయ్యాలని వారు అన్నారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలకు. ఎఐస్ఎ సింద్ధంగా వుంది అని వారన్నారు ఈ కార్యక్రమంలో ఎఐస్ఎ నాయకులు సాయి,కార్తీక్, కుమార్ సురేష్,.లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు

# కోమనూతలలో పొలంపిలుస్తుంది కార్యక్రమం

## మండల వ్యవసాయ అధికారి రమేష్




**లింగాల మేజర్‌న్యూస్ :-** లింగాల మండలంలోని రబీ సీజన్ సంబంధించి పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగాలో బుధవారం కోమనూతల గ్రామంలో వ్యవసాయ, అనుబంధ శాఖలు రైతులతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం వల్ల ప్రకృతిని కాలుష్యం చేయడము తో పాటు, అధిక ఖర్చు చేస్తు, నాణ్యత లేని పంట ఉత్పాదన లను సాగు చేస్తున్నారు.భావి తరాలకు మంచి నేల, మంచి ఆహారం అందించాలి అంటే, ప్రతీ రైతు ప్రకృతి వ్యవసాయం పైన అవగాహణ పెంచుకోవాలని ఆయన అన్నారు. అలాగే అందులో భాగంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జయ నాయక్ ద్వారా రైతులకు అవగాహన కల్పించడం కోసం ఆరటి పంటలో ఘన, ద్రవ జీవామృతం తయారు చేయడం వంటి అంశాలను వారు తెలిపారు. అరటి పంటలో రైతులకు డెమో చేసి చూపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మైక్రో ఇరిగేషన్ అధికారి నగేశ్,పశు వైద్య సహాయకుడు వల్లి ,ప్రకృతి వ్యవసాయ మండల ఇన్చార్జి జయ నాయక్, రైతు సేవ కేంద్ర సిబ్బంది హరి శిల్పా, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణిస్తున్న ఎగువ రామాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు

**కలసపాడు మేజర్‌న్యూస్ :** ఈనెల 4వ తేదీ నుండి బద్వేల్ లోని వీరారెడ్డి కాలేజ్ మైదానంలో జరిగినటువంటి అసోసియేషన్ జిల్లా సబ్ జూనియర్స్ కబడ్డీ బాలబాలికల పోటీలు ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో కలసపాడు మండలం ఎగువ రామపురం జిల్లా ఉన్నత పాఠశాల లోని విద్యార్థులు తమ సత్తా చాటారు. పదో తరగతి చదువుతున్న టువంటి టి.నాగేంద్ర కబడ్డీలో తన సత్తా చాటి అద్భుతమైన ఆట తీరును ప్రదర్శించి బాలుర విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది. అదేవిధంగా బాలికల విభాగంలో 9వ తరగతి చదువుతున్నటువంటి సి. కావ్య తన అద్భుత ప్రదర్శనతో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. 9వ తరగతి చదువుతున్నటువంటి కే.సింధు అసోసియేషన్ పోటీలలో కబడ్డీకి స్టాండ్ మెంబర్ గా రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. గత నెల 31 వ తేదీన రాయచోటిలో జరిగినటువంటి ఎస్ జి ఎఫ్ పోటీలలో ఈ పాఠశాల నుండి టి.నాగేంద్ర 10వ తరగతి, కే.సింధు తొమ్మిదవ తరగతి విద్యార్థులు కబడ్డీ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపిక ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జే.మెర్సీ మాలిని మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం మాకు చాలా గర్వంగా ఉందన్నారు. విద్యార్థులలో కృషి పట్టుదల ఉంటే ఎంతైనా రాణి స్తారని, కృషికి ఫలితం ఉంటుందని, విద్య తో పాటు వ్యాయామం కూడా చాలా ముఖ్యమని చెప్పారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యా యుడైనటువంటి సురేష్ రవి కుమార్ గారిని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు మాట్లాడుతూ మేడం ప్రోత్సాహమే ఇందుకు కారణం అన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు విజేతలను అభినందిస్తూ ఇంకా ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని కోరడం జరిగింది.



# కలమల్ల పోలీస్ స్టేషన్ ను సందర్శించిన- డీఎస్పీ వెంకటేశ్వరరావు



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కలమల్ల పోలీస్ స్టేషన్ ను జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు సందర్శించారు. బుధవారం వార్షిక తనిఖీ కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేసు పూర్వపరాలను పరిశీలించి పెండింగ్ కేసులను తొందరగా పరిష్కారం చేయాలని ఆదేశించారు. గ్రామాల్లోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఫ్యాక్షన్ గ్రామాల్లో ప్రత్యేక నిఘా పెట్టాలని అన్నారు. అనంతరం ఆర్టీపీపీ ని సందర్శించి నిర్వహణ సిబ్బందికి భద్రతా సేఫ్టీ అంశాలపై తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొండాపురం సీఐ రాజా , ఎస్ఐ సునీల్ కుమార్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# సొసైటీ కార్యాలయంలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయి



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని సొసైటీ అధ్యక్షులు కర్ణ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సొసైటీ కార్యాలయంలో బుధవారం నుండి రైతులకు అందుబాటు ధరలతో ఫర్టిలైజర్స్ ఉంటాయని ఆయన అన్నారు. అలాగే యూరియా 10 టన్నులు, మరియు డీఏపీ 10 టన్నులు, ప్రస్తుతానికి ఉన్నాయని మునుముందు మన మండలానికి సంబంధించి అరటి సాగు ఎక్కువ ఉన్నందున అరటి కి సంబంధించిన ఎరువులు అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈవో వినోద్,మండల వ్యవసాయ అధికారి రమేష్, ఏఈఓ విక్టోరియా రాణి, రైతులు పాల్గొన్నారు.

# రోడ్లపై వాహనాలు అడ్డంగా నిలిపితే చర్యలే-సీఐ విశ్వనాథరెడ్డి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల పట్టణ పరిధిలోని నాలుగు రోడ్ల కూడలిలో రోడ్లకు అడ్డంగా వాహనాల నిలిపితే కఠినమైన చర్యలు తీసుకుంటామని సిఐ విశ్వనాథరెడ్డి తెలియజేశారు. బుధవారం పట్టణ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ వెనక బాగాన ఉన్న ఖాళీ స్థలాన్ని పార్కింగ్ కోసం మున్సిపల్ కమిషనర్ శేష ఫణి, ప్రొద్దుటూరు ఆర్టీసీ డిపో మేనేజర్ సుబ్బమ్మ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన రహదారుల్లో పెరుగుతున్న ట్రాఫిక్ కారణంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణపై ఆటో డ్రైవర్లకు ద్విచక్ర వాహనదారులకు పలు సూచనలు సలహాలు అందించారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డుకు అడ్డంగా ఎక్కడపడితే అక్కడ వాహనాలను పార్కింగ్ చేస్తే అపరాధ రుసుము విధించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగమురళి, ఆటో డ్రైవర్లు ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు.

## ఖాజీపేట మండలంలో బీజేపీ కార్యకర్తల సమావేశం



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** కడప జిల్లా బీజేపీ నాయకులు బీరం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఖాజీపేట మండలం కొత్తపేట గ్రామంలో బుధవారం బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జిల్లా బిజెపి నాయకులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాబోయే పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి బలం చేకూర్చేలా ప్రతి కార్యకర్త గ్రామ స్థాయిలో చురుకుగా పాల్గొనాలన్నారు.ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి, బీజేపీ ప్రభుత్వ పనితీరును గ్రామ స్థాయిలో ప్రతి ఇంటికీ చేర్చేలా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికలు పార్టీ శక్తిని ప్రజల్లో ప్రదర్శించడానికి మంచి అవకాశమని, అందరూ ఏకతాటిపై కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఖాజీపేట మండల బీజేపీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, అజయ్,మండల నాయకులు, కార్యకర్తలు, సభ్యులు పాల్గొన్నారు

## శ్రీగంధం మొక్కలు అన్ని పాఠశాలలో నాటాలని సంకల్పంతో

### పర్యావరణ శాఖ అధ్యక్షులు రమణారెడ్డి



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలం లోని పర్యావరణ శాఖ అధ్య క్షులు రమణారెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలలకు మరియు అన్ని దేవాలయాల వద్ద శ్రీగంధం మొక్కలను అందించడం అలాగే నాటించడం జరిగింది, అలాగే వెలిదల్లో కోన లో, లోపత్నూతల కాశీ నాయన, లింగాల వనం బావి వద్ద కూడా మొక్కలు నాటడం జరిగింది, ఈ మొక్కలు 3సం: రాలకు కాయలు కాయడం జరుగుతుంది, వీటి పండ్లు పక్షులు బాగా ఇష్టంగా తినడం వాటి విత్తనాలు అడవుల్లో మరికొన్ని ప్రదేశాలలో విసర్గించడం ద్వారా వందలు వేల మొక్కలు వ్యాప్తి చెందుతాయి. ఇలా మొక్కలు మొలచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడే వారము అవుతామని మనము నాటిన మొక్క కంటే అదే విత్తనం ద్వారా మొలిచిన మొక్కైతే ఎంతో దృఢంగా పెరిగి పెద్ద మొక్క అవుతుంది అని ఆయన అన్నారు.

# మెడికల్ కాలేజీ పరికరాలను తరలించడం తీవ్ర ఆక్షేపనీయం

### ప్రభుత్వ వ్యతిరేక నిరసనలను పట్టించుకోని ప్రభుత్వం

### నియోజకవర్గ మరియు జిల్లా అభివృద్ధిపై కూటమి నాయకులు దృష్టి పెట్టాలి

పులివెందుల మేజర్‌న్యూస్ : జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి మండిపాటు గత నెల రోజులుగా ప్రభుత్వ మెడికల్ కాలేజీ ల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ద్వారా ప్రజలు నిరసనలు తెలుపుతున్నప్పటికీ వాటిని పట్టించుకోకపోవడం కూటమి ప్రభుత్వ నిరంకుసత్వానికి నిదర్శనమని, నియోజకవర్గ మరియు జిల్లా అభివృద్ధిపై కూటమి ప్రభుత్వ నాయకుల దృష్టి సారించాలని, అందుబాటులో ఉన్న మెడికల్ కాలేజీ నుండి పరికరాలు తరలించే ప్రయత్నం చేయడం ముమ్మాటికి ఆక్షేపనీయ చర్య అని జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పులివెందులలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నటువంటి జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ వైస్సార్సీపీ చేపట్టిన కోటి సంతాల సేకరణ జరుగుతున్న తరుణంలో పులివెందుల ప్రభుత్వ మెడికల్ కాలేజీకి మంజూరు చేసిన పరికరాలను కూటమి ప్రభుత్వం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం దారుణం అని,కూటమి నాయకులు ప్రభుత్వంతో కొట్లాడి అయిన సరే పరికరాల తరలింపును అడ్డుకోవాలని,ఈ తరలింపు వల్ల మన నియోజకవర్గ ప్రజలకు సరైన ఆరోగ్య చికిత్స దొరకదని,జిల్లా కు సంబంధించిన కూటమి నాయకులు అందరూ పరికరాల తరలింపును ముక్తకంఠంతో ఖండించాలని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి



వచ్చినప్పటి నుండి ఉద్యోగాలను లాక్కోవడంలోనూ మరియు వైకాపా శ్రేణులను వివిధ కారణాలతో వేధింపులను మానుకొని అభివృద్ధిపై దృష్టి సారించాలని,ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్ళు తెరచి ఈ పరికరాల తరలింపును ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చైర్మన్ ప్రసాద్ వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వరి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టండి.

### వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** వరిపంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టండి అని రైతులకు వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి తెలిపారు. బుధవారం దువ్వూరు మండలం సి. బయనపల్లె గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో ప్రధాన పంటగా వరి పంట మండలంలో రైతులు సాగు చేసారని ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వల్ల వరి పంటకు ఆకు ముడత పురుగు ఆశించి ఉన్నది. ఈ పురుగు నివారణ గాను తొలిదశలో లింగాకర్షణ బుట్టలు ఎకరాకు 6 నుంచి 8 ఏర్పాటు చేసుకొని పురుగును గుర్తించడం ఉధృతిని కనిపెట్టడం, తర్వాత వరి పంటలో పసుపు జిగురు అట్టలు ఏర్పాటు చేసుకోవాలని తెలియ చేశారు. ప్రస్తుతము పైరు పైన పురుగు కనబడుతుందడంతో ఇమామెక్టింగ్ బెంజిఏట్ 1.6 గ్రాములు ఒక లీటర్ చొప్పున పైరు పైన పిచికారి చేయవలెను. ప్రస్తుతం వరి పంట పొట్ట దశ నుంచి వెన్నుదశలో ఉన్నది కావున రైతులందరూ ఎకరాకు25 కేజీలు చొప్పున పొటాష్ ఎరువు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు వ్యవసాయ విస్తరణ అధికారి నగేష్, రైతులు పాల్గొన్నారు.

## ఓంకార క్షేత్రంలో పరిసర ప్రాంతాలను కాశిజలంతో శుద్ధి చేసిన బిజెపి నాయకుడు..!

### పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి..



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని అనంతగిరి క్షేత్రము సమీపంలో గల ఓంకార క్షేత్రంలో కార్తీక పౌర్ణమి సందర్భముగా సీనియర్ బిజెపి నాయకుడు పద్మావతి హాస్పిటల్ ఎండి పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి మహా శివునికి ఎంతో పరమ పవిత్రమైన పుణ్యక్షేత్ర మైనటు వంటివారణాసి నుంచి కాశీ జలాలను ప్రత్యేకముగా తెప్పించి ఓంకార క్షేత్రమునందు తమ ఆసుపత్రి సిబ్బందిచె పరిసర ప్రాంతాలను అదేవిధంగా కార్తీకదీపం వెలిగించే ప్రాంతమంతా వారణాసి నుంచి తెప్పించిన కాశీ జలాలతో సుబ్రపరిచారు. అదేవిధంగా ఓంకార క్షేత్రం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే కార్తీకదీపం మహొత్సవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హిందూ బంధువులు భక్తులు పాల్గొని కార్తీక దీపాన్ని సందర్శించుకావాలని ఆయన కోరారు. కార్తీక పౌర్ణమి రోజున కార్తీకదీపం వెలిగించిన లేక వెలిగించిన జ్యోతిని దర్శించుకున్న తమ తమ కోరికలు నెరవేరుతాయని కావున ప్రతి ఒక్కరు ఓంకార క్షేత్రంలో వెలిగించే కార్తికజ్యోతి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# స్వచ్ఛభారత్ పై కోటిరెడ్డి మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

### – విద్యతో పాటు పరిశుభ్ర సమాజ నిర్మాణానికి విద్యార్థినులు కృషి చేయాలి – ప్రిన్సిపల్ డా. వి సలీం భాష..




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కోటిరెడ్డి మహిళా కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ – 2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం 5వ రోజు కార్యక్రమం స్వచ్ఛభారత్ అంశంపై ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పి. శచీదేవి నాయకత్వంలో వాలంటీర్లు స్వచ్ఛభారత్ పై ప్రతిజ్ఞ చేశారు, ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. వి. సలీం భాష మాట్లాడుతూ పరిశుద్ధతే పరమాత్మ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధులు దూరంగా ఉంటాయి అని పేర్కొన్నారు, విద్యతో పాటు ప్రతి విద్యార్థిని పరిశుభ్ర సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని స్వచ్ఛభారత్ లక్ష్యాల సాధనలో భాగంగా ప్రతి ఒక్కరూ సంవత్సరానికి 100 గంటలు పరిసరాల పరిశుభ్రతకు కేటాయించాలని సూచించారు, వారానికి కనీసం రెండు గంటలు కళాశాల మరియు పరిసర ప్రాంతాల పరిశుద్ధతకు కృషి చేయాలని ఆయన సూచించారు, అనంతరం వాలంటీర్లు కళాశాల ప్రాంగణం, మున్సిపల్ హైస్కూల్ మరియు సమీప ప్రాంతాల్లో క్లీనింగ్ డ్రైవ్ నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పి. శచీదేవి మరియు విద్యార్థినులను ప్రిన్సిపల్ డా. వి. సలీం భాష అభినందించారు..

## విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. బుధవారం గోపవరం పంచాయతీ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ లోని మండల విద్యాశాఖ నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం విషయంలో ధృడ నిశ్చయంతో వున్నారని వివరించారు. విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు మెరుగైన ఫలితాలు సాధించడంతో పాటు విద్యార్థుల సంఖ్య పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, ఎంఈఓ లు సావిత్రమ్మ, శోభారాణి, నాయకులు నంద్యాల ఆనంద్ భార్గవ్ రెడ్డి, వీయస్ ముక్తియార్, నంద్యాల హరినాథ్ రెడ్డి, ఇవి సుధాకర్ రెడ్డి, చల్లా రాజగోపాల్ యాదవ్, బచ్చల ప్రతాప్, మార్తల గురివి రెడ్డి, కౌన్సిలర్ జిలాన్, వెలవలి ప్రతాప్ రెడ్డి, బయ్యపు రెడ్డి నరసింహారెడ్డి, వెలవలి మౌలాలి, కాంట్రాక్టర్ తాటి శ్రీనివాసుల యాదవ్, గంగా సుధాకర్ యాదవ్, ఈశ్వర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, రాముడు, ఇంజా లక్ష్మిరెడ్డి, చెంద్రాయుడు, ఇనాయతుల్లా, గుమ్మల రవిశంకర్ రెడ్డి, గౌరు వినోద్ కుమార్ రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, పల్లేటి రాముడు,వపగిడాల సుబ్బారెడ్డి, మండల విద్యా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగులు అవకాశాలు అందిపుచ్చుకోవాలి

### ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డాక్టర్ జి.రాజ్యలక్ష్మి
### పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సు



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రాయితీ పథకాలను సద్వినియోగం చేసుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని నిరుద్యోగ ఎస్సీ యువతకు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డాక్టర్ జి.రాజ్యలక్ష్మి పిలుపునిచ్చారు. బుధవారం కల్లెక్టరేట్ లోని సభా భవన్ నందు నిర్వహించిన యువ పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లేష్, అనిత దీప్తి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డాఎఎ జి.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ..ఇప్పటికే వివిధ రంగాలలో ప్రావీణ్యము ఉన్న యువత పరిశ్రమల స్థాపన కోసము మరింత ముందుకు వెళ్లాలన్నారు. అందు కోసము కేంద్ర ప్రభుతము ద్వారా అమలు అవుతున్న రాయితీ పథకాలు సద్వినియోగము చేసుకోవాలన్నారు. ప్రభుత్వము నుండి అందితే ఆర్థిక సహాయాన్ని ప్రణాళిక బద్ధముగా ఖర్చు చేసుకొని వ్యాపార రంగాలలో అభివృద్ధి చెంది ముందుకు సాగాలన్నారు. ఉద్యోగ ఉపాధి కోసము ఎదురు చూసే యువత స్వయము ఉపాధి వైపు దృష్టి సారించి పరిశ్రమ స్థాపన వ్యాపార రంగాలలో రాణించగలిగితే మరి కొంతమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలిపించగలరన్నారు. పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ చాంద్ బాషా గారు మాట్లాడుతూ.. ఇప్పటికే ఔత్సాహికులైన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు రుణాలు అందించడం జరిగిందన్నారు.ఎస్సీ వర్గాలను ఆర్థికంగా ఎదుగుదలకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు అదేవిధంగా రుణాలు తీసుకున్న లబ్ధిదారులు తిరిగి రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు రుణాలు సకాలంలో చెల్లిస్తే మరి కొంతమందికి రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఎల్డీఎం జనార్ధన్ మాట్లాడుతూ... పరిశ్రమల శాఖ ద్వారా చిన్న మధ్యతరగతి పరిశ్రమల స్థాపన కోసము కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు రాయితీ అందిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ ఆర్ ఎం తులసి, డి.డి. హార్టికల్చర్ సతీష్,డి పీఎం ఎల్ హెచ్ రఘునాథరెడ్డి,ఎఫెల్సి వీరప్రసాద్ , సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ఎస్సీ మహిళలు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర ఆలయంలో జ్వాలా తోరణం

### కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణం
### కార్తీక దీప కాంతులతో జ్వాలాతోరణం



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** హరహర మహాదేవ శంభోశంకర... ఓం నమఃశివాయ.. అంటూ భక్తులు స్థానిక కడప రోడ్డులో మహేశ్వర్ నగర్‌లో వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో శివనామస్మరణతో మార్మోగింది. బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా శివయ్యకు ప్రీతికరమైన రోజు కావడంతో ఆలయంలో భక్తులతో కిక్కిరిసింది. ఆలయ అర్చకులు కిరణ్ కుమార్ శర్మ ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు శ్రీ ఉమామహేశ్వర స్వామి దర్శనానికి వందలాది భక్తులు తరలివచ్చారు. భక్తులు తెల్లవారుజాము నుంచే పుణ్యస్నానాలు ఆచరించి కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణం జరిగింది. ఆలయానికి ముందుభాగాన వద్ద జ్వాలాతోరణం హారతులు కన్నులపండువగా సాగాయి. పౌర్ణమి సందర్భంగా ఆలయంలో భక్తులతో కిక్కిరిసింది.

**జ్వాలాతోరణం....**

కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాలాతోరణం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి, అమ్మవార్లను పల్లకిలో ఆశీనులను జేసి మంగళవాయిద్యాల నడుమ ఆలయం ముందుభాగాన ఏర్పాటు చేసిన జ్వాలాతోరణం వద్దకు తోడ్కొని వచ్చి పూజాదికాలు నిర్వహించి, జ్వాలాతోరణాన్ని ప్రజ్వలింపచేశారు. ఈ జ్వాలాతోరణ భస్మాన్ని నుదుటన ధరించడం వలన ఆరోగ్యం, ఆయుష్షు, ఐశ్వర్యం కలుగుతాయని భక్తుల విశ్వాసం.

## ఆలయం అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తా

### ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మున్సిపాలిటీ ఎల్లంపల్లెలో వెలసిన తిరుమలనాథస్వామి వారి ఆలయం అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయం అందిస్తానని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఆయన తిరుమలనాథ స్వామిని దర్శించుకుని స్వామి వారి ఆశీర్వాదం పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.అనంతరం పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ ఆలయ చైర్మన్ మూలే హాజరత్ రెడ్డి పిలుపు మేరకు ఇక్కడకు రావడం. స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామని, గిరి ప్రదక్షిణ సందర్భంగా భక్తుల కోసం మెరుగైన వసతులు రోడ్డు, విద్యుత్ సౌకర్యం మరియు లైట్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీగౌరిదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** కార్తీక పౌర్ణమి సందర్భంగా స్థానిక శ్రీగౌరీదేవి ఆలయంలో వేంపల్లె టిడిపి పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. బలిజ సంఘం అధ్యక్షుడు కుళాయప్ప, ఉపాధ్యక్షుడు రామచంద్ర, గౌరవాధ్యక్షుడు రెడ్డయ్య ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిత్య తదితరులు పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ నుంచే పార్టీ బలోపేతం పై ఫోకస్

### బిజెపి జిల్లా అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డి



**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో బూత్ లెవెల్లో కమిటీ అధ్యక్షులు శక్తి ప్రముఖ్ లను నియమించి పార్టీ బలోపేతానికి దృష్టి సారించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి సూచించారు బుధవారం బిజెపి జిల్లా జనరల్ కార్యదర్శి కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డితో కలిసి ముందుగా వెల్లాలలోని శ్రీచెన్నకేశవ సంజీవ రాయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి వారికి స్వాగతం పలికి స్వామివారి శేష వస్త్రంతో సత్కారం చేశారు అనంతరం శ్రీ సీతారామ స్వామి కళ్యాణ మండపంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలను నాయకులు కార్యకర్తలకు దిశా దశ నిర్దేశించారు జరగబోయే ఎంపీటీసీ జడ్పిటిసి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ తరఫున అభ్యర్థులను నిలబెట్టేందుకు ఇప్పటినుంచే సమాయత్తం కావాలన్నారు భాజపా పార్టీలో ఎప్పటినుంచో సేవలందిస్తున్న వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు వారిని నేరుగా రాష్ట్ర అధ్యక్షులతో కలిసి మాట్లాడే విధంగా అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు బిజెపి జిల్లా జనరల్ కార్యదర్శి కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో కొత్తవారిని చేర్చుకునే విధంగా మండల కమిటీ కృషి చేయాలన్నారు నరేంద్ర మోడీ నాయకత్వం రాష్ట్ర జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ మరింత అభివృద్ధి చెందిందుకు పాటుపడాలన్నారు వరి, మొక్కజొన్న ధాన్యాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రాజోలి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టేందుకు పార్టీ తరఫున కృషి చేయాలనిభారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కార్యదర్శి సుబ్బారెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షునికి వినతి పత్రం అందజేశారు సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు ముల్లా అస్మద్ ఉపాధ్యక్షులు తులసీశ్వర్ రెడ్డి గౌతమి దిలీప్ కుమార్ రెడ్డి జయలక్ష్మిపాలెం కిరణ్ కుమార్ గురు ప్రసాద్ రవి కొండయ్య వేమ నారాయణ మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## భక్తులతో కిటకిటలాడిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం



బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ : త్రికాలజ్ఞాని భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞానం రచించిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులతో నిండిపోయింది. రాష్ట్ర కమిషనర్ ఆదేశాల మేరకు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా వచ్చిన భక్తులకు శివాలయానికి వెళ్లే దారిలో ప్రత్యేక క్యూ లైన్, దీపావళి వెలిగించుటకు ప్రత్యేక ఏర్పాట్లు తగిన జాగ్రత్తలను తెలియజేసిన మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి. మఠం సిబ్బంది పాల్గొన్నారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గత 19 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న
నేటి దినపత్రిక సూర్యకు
విలేకరులు కావలెను.
కడప జిల్లా : జమ్మలమడుగు, పెద్దముడియం, మైలవరం, తొండూరు, చక్రాయపేట, వి.ఎన్.పల్లి, గోపవరం
సంప్రదించాల్సిన నెంబర్లు :
9985763242, 8885763242,

# ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలోని వ్యవసాయ కళాశాల నందు బుధవారం మూడవ రోజున ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ యాస్ వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విభాగం లో కొత్త గా సెలెక్ట్ అయిన టి ఐసీఆర్పీ లకు పులివెందుల పట్టణంలోని వ్యవసాయ కళాశాల నందు ఐజిజిఏఏ ఆర్ఎల్ లో 5 రోజుల శిక్షణ తరగతులు జరుగుతుంది. ఈ శిక్షణ కు డిపియం ప్రవీణ్ కుమార్ వచ్చి ట్రైని ఐసీఆర్పీ లను ఉద్దేశించి, ప్రకృతి వ్యవసాయం గురించి విధుల గురించి తెలియజేసి, ఈ శిక్షణ లో భాగంగా 400 కేజీలు ఘనజీవామృతం ట్రై ని ఐసీఆర్ పి ల కు ఎలా చేయాలన్నది చేసి చూపించడం జరిగింది. 400 కేజీల పచ్చి పేడ,30 లీటర్ల మూత్రం ఎనిమిది కేజీల శెనగపిండి 8 కేజీలు నల్ల బెల్లం అన్ని బాగా కలిపి తయారు చేయడం జరిగింది. మోడల్ సంబంధించిన ఫీల్డ్ కు తీసుకుపోయి ఏటీఎం మోడల్,ఏ గ్రేడ్ మోడల్ ఎలా వేసుకోవాలి ఎలా అయితే ఆదాయం వస్తాది చూపించి వారికి వివరించడం జరిగింది.అన్ని విషయాలు తెలుసుకొని గ్రామాలలో చెప్పాలి అని చెప్పడం జరిగింది. అడిషనల్ డిపిఎం వసంత కుమారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం లో మంచి ఆరోగ్యం, ఆదాయం, దిగుబడి, ఉంటుంది. కొత్తగా సెలెక్ట్ అయిన



కార్య కర్తలు బాగా నేర్చుకొని, సొంతంగా ప్రకృతి వ్యవసాయం చేస్తూ, ఇతర రైతులతో మోడల్స్ చేయించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో స్టేట్ టీం నుండి వచ్చిన సురేష్ , ఉష , మనోజ్ , యంగ్ ప్రొఫెషనల్ భరత్,ఐజిజిఏఏఆర్ఎల్ , టిమేటిక్ లీడర్ సందీప్, రబ్బాని, ట్రైనింగ్ ట్రైనర్స్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

## కార్తీక పౌర్ణమి పూజలలో భూమిరెడ్డి ఉమాదేవి




**పులివెందుల మేజర్‌న్యూస్ :** కార్తీక మాసం కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం నల్లచెరువుపల్లి మోపురి భైరవేశ్వర స్వామిని శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోపురి భైరవేశ్వర స్వామి ఆలయ నిర్వహకుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి హాజరు కాగా ఆలయ వేద పండితులు ఆహ్వానం పలికి భైరవేశ్వరునికి విశేష పూజల అనంతరం ఆశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్తీక మాసం కార్తీక పౌర్ణమి చాలా పవిత్రమైనదని మహిళలు భక్తిశ్రద్ధలతో ఉదయాన్నే చన్నీటి స్నానమాచరించి ఆలయాలకు వెళ్లి దీపాలు వెలిగిస్తూ తమ భక్తిని చాటుకోవడం జరుగుతుందని, ప్రజలందరూ సుఖ శాంతులతో ఆయురారోగ్యాలతో భైరవేశ్వరుని అనుగ్రహం కలగాలని వేడుకుంటూ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. వాటిలో భాగంగా ఆమెతో పలువురు పలు విషయాలు మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో శివనామస్మరణతో గడిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గ్రామ ప్రజలు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మెడికల్ కాలేజీ పరిస్థితిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆందోళన

### అడిషనల్ డీఎంఈ డాక్టర్ డి. వెంకటేశ్వరరావు వినతి – వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. యం. ప్రభుదాస్

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మెడికల్ కాలేజీ పరిస్థితిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిందని బుధవారం విజయవాడలోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డి ఎమ్ ఈ కార్యాలయానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం తో కలిసి వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. యం. ప్రభుదాస్ అడిషనల్ డీఎంఈ డాక్టర్ డి. వెంకటేశ్వరరావుకి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా డా. యం. ప్రభుదాస్ మాట్లాడుతూ పులివెందుల మెడికల్ కాలేజ్ అభివృద్ధి కోసం ఇప్పటికే ఏర్పాటు చేసిన ఆధునిక వైద్య పరికరాలను ఇతర సంస్థలకు తరలించడం, సిబ్బందిని బదిలీ చేయడం వంటి చర్యలు కాలేజీ అభివృద్ధికి తీవ్ర ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది" అనిపేర్కొన్నారు.ఆయన ఈ చర్యలను వెంటనే పునఃసమీక్షించి, పులివెందుల మెడికల్ కాలేజ్ పూర్తి సామర్థ్యంతో పనిచేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని డీఎంఈ కార్యాలయాన్ని కోరారు. స్థానిక ప్రజల అవసరాలు, విద్యార్థులు, వైద్య సిబ్బంది అభిరుచులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. అనంతరం డా. అంబటి నాగ రాధాకృష్ణ యాదవ్ మాట్లాడుతూ పులివెందుల మెడికల్ కాలేజ్ భవిష్యత్తును దెబ్బతీసే చర్యలు కొనసాగితే, ప్రజా మద్దతుతో పెద్ద స్థాయి ఉద్యమాలు చేపట్టడం తప్ప మాకు మార్గం ఉండదు. మా లక్ష్యం కేవలం ప్రజా ప్రయోజనాన్ని పరిరక్షించడం



మాత్రమే." అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:డా. అంబటి నాగ రాధాకృష్ణ యాదవ్, ఛైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా వైద్య శాఖజి. సుందర్ పాల్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పి. త్రివేణి రెడ్డి, రాష్ట్ర మహిళా మహాసచివాల, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపి. నితిన్ బాబు, నగర యువజన విభాగం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వమెడికల్ కళాశాలల ను ప్రైవేటుకరణ ఆపాలి.

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మనోహర్ డిమాండ్.



**పులివెందుల మేజర్‌న్యూస్ :** అధికారంలో ఉన్న ఏ పాలకులు లైనా కొన్ని మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ పేరుతో ధార దత్తం చేయడం ప్రైవేటీకరించడం సరైనది కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యులు మనోహర్ పులివెందుల నాయకులు గఫూర్ లు ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా ప్రభుత్వాలు ప్రభుత్వపరంగా నడిపినప్పుడే విద్యారంగం, వైద్యరంగం అభివృద్ధి అవుతుందని తెలిపారు . అప్పుడే పేద ప్రజానీకానికి, విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రైవేటీకరించడం, ఇంకో చోటికి ,తీసుకెళ్లడం వీటివల్ల ప్రజల సొమ్మును చిన్నాయన సొమ్ములాగా దార దత్తం చేయడం అంటారు, ఇది సరైనది కాదు అని తెలిపారు. ప్రజల ఆస్తి ప్రజలకు ఉపయోగపడాలి తప్ప కొందరి ఆదాయానికి ఉపయోగపడకుండా ఉండాలి ప్రజలు ఓట్లేసి గెలిపించి అధికారంలోకి తీసుకొచ్చినటువంటి ప్రభుత్వాలు పేద ప్రజానీకానికి వ్యతిరేకంగా ప్రైవేటుకరించడం మంచిది కాదని తెలిపారు విద్యారంగం ప్రభుత్వ పరిధిలో ఉంటే మరింత అభివృద్ధికి ఉపయోగకరమని తెలిపారు అలాంటి ప్రైవేటు మెడికల్ కాలేజీలను రకరకాల పేర్లతో ఇచ్చేదాన్ని తీవ్రంగా ఖండించారు కనుక ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటీకరణ ఆలోచన విరమించుకోవాలని కోరారు ముఖ్యంగా గతంలో విద్యాసంస్థలు ప్రైవేటీకరణ చేసినప్పుడు వాటికి వ్యతిరేకంగా విద్యార్థుల్లో పోరాడి ఆ ప్రభుత్వాన్ని దించేసిన చరిత్ర ఉన్నదని గుర్తు చేశారు కనుక విద్య వైద్య రంగాన్ని అభివృద్ధి చేయాల్సినటువంటి భూ అవసరం ఉందే నీకు తెలిపారు వాటికి వ్యతిరేకంగా ఎవరిపై చేసిన మంచిది కాదని తెలిపారు

# జగనన్న కాలనీ ఇండ్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి

### – ఇల్లు లేక పేద ప్రజలు ఇబ్బందులు – కూటమి నాయకులైన ముందుకు వచ్చి ఈ ఇండ్లను పూర్తి చేయించాలి

### – పులివెందుల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇల్లు లేని నిరుపేదల కోసం ఇల్లు నిర్మించేందుకు జగనన్న కాలనీ లో 8000 వేల పైచిలుకు ఇండ్లను శాంక్షన్ చేసి నిర్మాణం చేపట్టడం జరిగిందని పులివెందుల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మూలం ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి జగనన్న కాలనీలోని ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఇండ్లను కూటమి నాయకులు ముందుకు వచ్చి వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఇండ్లు లేక చాలామంది బాడుగలు కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కాలనీలో కొన్ని రూములకు స్లాబ్ లేచారని, మరి కొన్ని రూములకు గోడల వరకే నిలిచిపోయాయని, మరి కొంతమందికి సంబంధించిన స్థలాల్లో బేస్మటాలు మాత్రమే వేయడం జరిగిందన్నారు. మరి కొంతమందికి సంబంధించిన స్థలాలలో వారికి కేటాయించిన నెంబర్ రాళ్లు మాత్రమే దర్శనమిస్తున్నాయన్నారు. ఇన్ని వేల ఇళ్లను గత ప్రభుత్వంలో గుత్తేదారులు నిర్మించలేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా కూటమి నాయకులు ముందుకొచ్చి అసంపూర్తిగా నిలిచిపోయిన ఇండ్లను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తే ప్రజల జీవితాంతం తలుచుకుంటూ ఉంటారన్నారు. ఇప్పటికైనా కూటమి నాయకులు ముందుకు వచ్చి అసంపూర్తిగా నిలిచిపోయిన ఇండ్లను వెంటనే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



పులివెందుల మండలాధ్యక్షులు భోనాల ఖాదర్ వల్లి, పులివెందుల మండలాధ్యక్షులు శివ కళ్యాణ్ రెడ్డి,లింగాల మండలాధ్యక్షులు శివ శంకర్ రెడ్డి, పులివెందుల నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు అబ్దుల్, పులివెందుల పట్టణ మహిళా అధ్యక్షులు విజయ,నాయకులు మాబు, బద్రీనాథ్, రాఘవయ్య తుపాకుల సాయి కుమార్ తధీతరులు పాల్గొన్నారు

## తుఫాను వల్ల పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### సిపిఐ, ఏపీ రైతు సంఘం డిమాండ్



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్) వైయస్సార్ కడప జిల్లా సమితి భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) బద్వేల్ నియోజకవర్గ సమితి. రైతు సంఘం జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఎంవి. సుబ్బారెడ్డి, పోతిరెడ్డి భాస్కర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. బాలు, బద్వేల్ నియోజకవర్గ కార్యదర్శి పిడుగు మస్తాన్, పోరుమామిళ్ల మండల కార్యదర్శి రవికుమార్, కేశవ, నాయకులు సఫా, చాంద్ భాషా, వెంకటసుబ్బయ్యలతో కూడిన బృందం పోరుమామిళ్ల మండలంలో వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించడం జరిగింది. పోరుమామిళ్ల మండలం రాజసాహెబ్ పేట గ్రామానికి చెందిన రైతు కాసింవల్లి నీట మునిగి కుళ్ళిపోయిన పసుపు పంటను, వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న పంటను, అలాగే రంగసముద్రం పంచాయతీలో గుర్రప్ప గారి పల్లె గ్రామానికి చెందిన, పోరుమామిళ్ల కిషోర్ కు చెందిన రోడ్డుపై గుర్రప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో ఆరబెట్టుకొని అమ్మేందుకు సిద్ధంగా ఉన్నా 170 క్వింటాలకు గాను 70 క్వింటాలు మొక్కజొన్న విత్తనాలు సగిలేరు నదిలో కొట్టుకొని పోవడం జరిగింది అన్నారు. మొ0థా తుఫాను వలన దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలని తిరిగి రవి సీజన్లో రైతులు పంటలు వేయడానికి 90% సబ్సిడీతో విత్తనాలను ఎరువులను పురుగుమందులను రైతుకు అందించాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేసింది.

## కిడ్నీ బాధితుడు నన్నేబాయ్ మహబూబ్ బాషాను ఆదుకుంటాం

### బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ రితేష్ రెడ్డి



**కాశినాయన, మేజర్‌న్యూస్:** కడప జిల్లా బద్వేల్ తాలూకా కాశీనాయన మండలం నరసాపురం గ్రామానికి చెందిన నన్నేబాయ్ మహబూబ్ బాషా గత కొద్ది కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక పరిస్థితులు సహకరించగా సతమతమవుతున్నారు. బాషా పరిస్థితి గురించి స్థానిక టిడిపి నాయకులు, నరసాపురం గ్రామ సర్పంచ్ చిన్న ఖాజావలి, మండల కోఆర్డినేటర్ హుస్సేన్‌లు బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ రితేష్‌రెడ్డికి వివరించారు. వెంటనే ఆయన మహబూబ్ బాషా డయాలసిస్ చేయించుకోవడానికి ప్రభుత్వం మంచి ఆర్థిక సాయం అందించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## పిపిపి విధానాన్ని ఖండిస్తూ సంతకాల సేకరణ



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ ఆర్సీపి నేతలు ప్రజల నుంచి సంతకాల సేకరణ చేశారు. బుధవారం స్థానిక శ్రీచైతన్య పాఠశాల ప్రాంతంలో ప్రతి ఇంటి గడపకు వెళ్లి ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలకు వివరించారు. ప్రభుత్వం పిపిపి విధానం ద్వారా మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తోందని, వైద్య విద్య, ఉచిత వైద్యం దూరమయ్యే అవకాశం ఉందని ప్రజలకు తెలియజేశారు. గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసిందని, వీటిని కూటమి ప్రభుత్వం ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు పన్నాగం చేయడం శోచనీయం అని వైఎస్ఆర్సీపి నేతలు పేర్కొన్నారు. అందు కు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ద్వారా ప్రజా గొంతుకను వినిపిస్తా మని, పిపిపి విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి రవికుమార్ రెడ్డి, వైఎస్ఆర్సీపి మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్ గౌడ్, ఎంపిటిసి భారతీ, నాయకులు సల్మా, ముత్యాల అంజీ, కిట్టయ్య, శ్రీను, రమేష్ బాబు, బాబాఫకృద్దీన్, లక్ష్మి నారాయణ, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశీ వస్తువులను ప్రోత్సహిద్దాం



**కాశినాయన, మేజర్‌న్యూస్:** స్వదేశీ వస్తువులను ప్రోత్సహించి విదేశీ వస్తువులను బహిష్కరిద్దామని బిజెపి భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుసిరెడ్డి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు .బిజెపి రాష్ట్ర పిలుపు మేరకు బిజెపి ఆత్మ నిర్భర్ భారత్ వికసిత్ భారత్ లక్ష్యంగా కార్యక్రమాన్ని కాశినాయన మండలం చెన్నవరం గ్రామంలో బిజెపి యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుసిరెడ్డి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మండల ప్రవాసి రమణాచారి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోదీ భారతదేశ భవిష్యత్తు కోసం తీసుకున్నటు వంటి ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒకరూ కృషిచేయాలని వారు పిలుపునిచ్చారు అన్నిపంచాయతీలతో శక్తి కేంద్రాలు పోలింగ్ బూత్ నియామకాలు చేపట్టాలని వారు ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వం పథకాల అమలు అవుతున్న తీరును ప్రజల్లో అడిగి తెలుసుకున్నారు. మనదేశంలో ఆత్మ నిర్భయ భారత్ యొక్క ముఖ్య ఉద్దేశం స్వదేశీ నినాదం కాదు మన జీవన విధానం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన స్వదేశీ వస్తువులను ప్రోత్సహిస్తాం స్వదేశీ స్వాభిమానం స్వాలంబన కార్యక్రమాన్ని ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. స్వదేశీ పరిజ్ఞానంతో మనందరం కలిసి భారత ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టంగా, బలమైన ఆర్థిక శక్తిగా నిర్మాణం చేయాలని తెలిపారు. స్వదేశీయ వస్తు వినియోగాన్ని ప్రోత్సహించి, స్వదేశీ నినాదంతో మరింత ముందుకు సాగినట్లయితే మన దేశంలో నూతన పరిశ్రమలు యువతకు ఉద్యోగ అవకాశాలు సృష్టించవచ్చు అన్నారు.ఈ కార్య క్రమంలో బిజెపి కాశినాయన మండల ఉపాధ్యక్షుడు బసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మండల కార్యదర్శి బిజీవేముల నారాయణరెడ్డి, బిజెపి నాయకులు వంకెల వెంకటరమణారెడ్డి, బిజెపి నాయకులు ఎదురు భాస్కర్ రెడ్డి,బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లోను కూడా ముందుండాలి

### మండల విద్యాశాఖ అధికారులు రమణయ్య, భాస్కర్



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థినీ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలోను కూడా ముందుండాలని మండల విద్యాశాఖ అధికారులు రమణయ్య, భాస్కర్ లు పేర్కొన్నారు. బుధవారం బుధవారందువ్వూరు మండలంలోని ఎయిడెడ్ ఇంటర్ కాలేజిలో మండల స్థాయి చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పాఠశాల స్థాయిలో 8,9, 10 తరగతులలో పాఠశాల స్థాయి టాపర్స్ ముగ్గురు ఈ టాలెంట్ టెస్ట్ లో పాల్గొనడం జరిగింది. అందులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పుల్లారెడ్డిపేట విద్యార్థులు ,ఎస్.కౌశిక్ కుమార్, యం. వివేక్, డి. రమేష్, మొదటి విజేతలుగా నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మొదటి స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పుల్లారెడ్డిపేట, ద్వితీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చల్లబసాయపల్లి,మరియు తృతీయ స్థానంలో కె.జి.బి.వి దువ్వూరు విద్యార్థులు నిలిచారు, మొదటి, ద్వితీయ మరియు తృతీయ స్థానంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకి మండల విద్యాశాఖ అధికారి-1 కె. రమణయ్య, మండల విద్యా శాఖ అధికారి-2 ఎస్. భాస్కర్‌లు మెమెంటో,సర్టిఫికెట్స్ అందచేసి అభినందనలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మండలంలో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

### జనసేన ఇంఛార్జీ డా.హరీష్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ పాలనలో రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని జనసేన నియోజకవర్గ ఇంచార్జీ డా.హరీష్ వెల్లడించారు. బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ తనిఖీ కేంద్రాన్ని పర్యవేక్షించారు. ఆయనతో పాటు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సోక్కం మల్లికార్జున రికార్డులను పరిశీలించారు. రైతుల ఉత్పత్తులు కచ్చితంగా నమోదు చేయాలని, ఏదైనా అక్రమ రవాణా జరిగితే తక్షణమే స్పందించి అధికారులకు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కీ సమాచారం తెలపాలని, లేని పక్షంలో సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని సూచించారు. తనిఖీ కేంద్రం వద్ద స్పీడ్ బ్రేకర్ ఏర్పాటుకు కృషి చేయాలని సిబ్బంది కోరారు. ఈ విషయంపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు.

## చెన్నూరులో పోలీసుల మాబ్ ఆపరేషన్ - మాక్ డ్రిల్

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు
### జిల్లా అడిషనల్ ఎస్పీ కే.ప్రకాష్ బాబు



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** చెన్నూరులోని పాత బస్టాండ్ వద్ద బుధవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు అడ్మిన్ జిల్లా అడిషనల్ ఎస్పీ కె.ప్రకాశ్ బాబు,ఏఆర్ అడిషనల్ ఎస్పీ రమణయ్యల పర్యవేక్షణలో మాబ్ ఆపరేషన్-మాక్ డ్రిల్ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజాశాంతికి భంగం కలిగించే అల్లరి మూకలను చెదరగొట్టేందుకు,ఎలాంటి పరిస్థితులు ఎదురైనా పోలీసు శాఖ సమర్థంగా వ్యవహరించగలదనే సందేశాన్ని ప్రజలకు చేరవేయడం ఈ డ్రిల్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.డ్రిల్‌లో భాగంగా ఆందోళనకారులు, అల్లరి మూకలను ప్రతిఘటించేందుకు పోలీసులు అనుసరించే చర్యలను ప్రదర్శించారు. ప్రారంభంలో హెచ్చరికలు ఇవ్వడం ఆ తరువాత పై అధికారుల అనుమతితో భాష్ప వాయువు ప్రయోగించడం,లాఠీచార్జ్ చేయడం,ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్ చేయడం, పరిస్థితి అదుపులోకి రాకపోతే ఫైరింగ్ చేయడం వంటి దశల వారీ చర్యలను డెమోగా చూపించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాశ్ బాబు మాట్లాడుతూ ఎలాంటి సవాళ్లు వచ్చినా పోలీసు శాఖ వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కడప డీఎస్పీ ఎ. వెంకటేశ్వర్లు,చెన్నూరు సీఐ కృష్ణా రెడ్డి, ఆర్ఐలు సోమశేఖర్ నాయక్,టైటాస్,శ్రీశైలం రెడ్డితో పాటు ఆర్ఎస్ఐలు,స్థానిక ఏఎస్ఐలు, పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## కాలేజీల ప్రైవేటీకరణ విధానాన్ని కోటి సంతకాలతో అడ్డుకుందాం

### పురపాలక ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్:: ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విధానాన్ని కోటి సంతకాలతో అడ్డుకుందామని, ప్రజా వ్యతిరేక పాలన పట్ల ఖండిస్తామని మున్సిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, వార్డ్ కౌన్సిలర్ రాజేశ్వరి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప లు పేర్కొన్నారు. బుధవారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని రాజారెడ్డి కాలనీ 29వ వార్డు లో రచ్చబండ కార్యక్రమాన్ని చేపట్టి ప్రతి గడప వద్దకు వెళ్లి ప్రజల నుంచి సంతకాల సేకరణ చేశారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మెడికల్ కాలేజీల నిర్వహణ బాధ్యత ప్రైవేట్ పరం చేయడానికి ఖండిస్తూ, సంతకాల ద్వారా వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గత వైఎస్ఆర్సీపి పాలనలో మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైద్య, విద్యా రంగానికి పెద్ద పీట వేసిందన్నారు. అందుకు అనుగుణంగా సుపరిపాలన అందించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా, పేదల పట్ల చిత్తశుద్ధితో వైద్య విద్యను అందుబాటులోకి తెచ్చేందుకు 17 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు కృషి చేశారన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం పిపిపి విధానాన్ని తెచ్చి, ఆ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తోందని, దీంతో పేద విద్యార్థులకు వైద్య విద్య, పేద ప్రజలకు ఉచిత వైద్యం దూరమయ్యే అవకాశం ఎంతైనా ఉందన్నారు. వీటి పట్ల ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందని, లేకుంటే భవిష్యత్ తరాలకు నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్లపల్లి కిషోర్, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, వైసిపి నాయకులు చంద్రమౌళి, ఆది,శివ, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిది




**కలసపాడు మేజర్‌న్యూస్:** బద్వేల్ నియోజకవర్గం లోని కలసపాడు మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన పోకల మల్లికార్జున రెడ్డికి బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రా రెడ్డి చేతుల మీదుగా రూ. 35వేల చెక్కును లబ్ధిదారులకు అందజేశారు.. వారు మాట్లాడుతూ.. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సీఎం సహాయ నిధి ఒక వరం లాంటిదని వారన్నారు.. ప్రైవేట్ ఆసుపత్రిలో అనారోగ్య రీత్యా చికిత్స పొందిన వారిని ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.

## కోటి సంతకాల సేకరణతో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుదాం

### కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్: మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేయటం దుర్మార్గమని సింహాద్రిపురం మండలం వైసిపి నాయకులు పేర్కొన్నారు బుధవారం సింహాద్రిపురం గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి, సింహాద్రిపురం మండల వైకాపా అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి జిల్లా కార్యదర్శి సాకం నీలవర్ధన్ రెడ్డి, ఎక్స్ మార్కెట్ చేర్మెన్ రాంమోహన్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ చెన్నకేశవరెడ్డి, వి. సుదర్శన్ రెడ్డి.కృష్ణారెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, తిరుమణి రెడ్డి, రఘునాథరెడ్డి, సర్పంచ్ రామ్మోహన్, అన్నం సురేష్ , మైనారిటీ నాయకులు షబ్బీర్ , గౌస్ ,ముల్లా బిలాల్ , గౌస్ పీర్, బహదూర్, మాబు ఎస్సీ నాయకులు ప్రసాద్, గంగాధర్‌ల ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులు మాట్లాడుతు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మెడికల్ కళాశాలలో పేద, మధ్యతరగతి వర్గాల పిల్లలకు వైద్యం, విద్య అందుబాటులోకి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ ఆలోచనతో వారు వైద్య, విద్యకు దూరమవుతారని గ్రామాల్లో అవగాహన కల్పించడం కోసమే ఈ కోటి సంతకాల సేకరణ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల వైకాపా నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు, అనుమతులు అతిక్రమించడం సరికాదు




**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:** నిబంధనలు, అనుమతులకప అతిక్రమించడం, వ్యతిరేకంగా వ్యవహరించడం సరికాదని టిడిపి నాయకులు తెలిపారు. బుధవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ యర్రగుంట్ల బైపాస్ రోడ్డు లోని ఫేస్ కాలేజ్ ని గోడౌన్ కు అనుమతి తీసుకున్నారని, జీ ప్లస్ 2 కు అనుమతి తీసుకుని, జీ ప్లస్ 5 నిర్మాణాలు చేపట్టారని, మున్సిపాలిటీకి భారీగా బకాయిలు వున్నారని వివరించారు. ఇటువంటి విషయాలు తెలిసి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వారికి వత్తాసు పలకడం, ఎమ్మెల్యే, ఆయన తనయుడి పై బురదజల్లే వ్యాఖ్యలు చేయడం అవివేకమన్నారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు వారి హయాంలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 2019 నుంచి 2024 వరకు వున్న ఎగ్జిబిషన్ బకాయిలు చెల్లించి దీక్షలు చేయడం మంచిదని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నంద్యాల రాఘవ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్, మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, టిడిపి సీనియర్ నాయకులు ఇ.వి. సుధాకర్ రెడ్డి, వాల్మీకికార్పోరేషన్ సభ్యులు నల్లబోతుల నాగరాజు పాల్గొన్నారు.

## మహాభారతం వ్యాసభగవానుడు మానవాళికి అందించిన అమృతం



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** అమృత కలశం మహాభారతం వ్యాసభగవానుడు మానవాళికి అందించిన అమృత కలశం అని టీటీడీ ధార్మిక పరిషత్ ఉపన్యాసకులు చాపాడు వెంకటసుబ్బారెడ్డి అన్నారు. బ్రహ్మంగారిమఠం మండలం,గంగిరెడ్డిపల్లె గ్రామంలోని రామాలయం నందు తీతీదే ధార్మిక కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మహాభారతం అనే అంశంపై ఆయన ప్రసంగిస్తూ,భారతం రాగద్వేషాలను వర్ణించిందని,సంఘ ధర్మాన్ని తెలుపుతుందని,భారతంలో ఉండేది ఎక్కడైనా ఉంటుందిని,ఇందులో లేనిది ఎక్కడా లేదని ఎవరి కర్మ ఫలాలు వాళ్ళ రచించుకోవాలంటే మహాభారతం చదవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అసిస్టెంట్ గోపిబాబు పర్యవేక్షణలో జరిగింది.అనంతరం భజనలు జరిగాయి.గ్రామస్తులు విశేషంగా పాల్గొన్నారు.

## జీజిహెచ్ నుంచి పరికరాల తరలింపు శోచనీయం

### వైసిపి ప్రచార కమిటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** పులివెందులలోని ప్రభుత్వ ఆసుపత్రి(జీజిహెచ్) నుంచి అత్యాధునిక పరికరాల తరలింపు శోచనీయం అని వైసిపి ప్రచార కమిటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా అన్నారు. బుధవారం పులివెందుల జీజిహెచ్ నుంచి అత్యాధునిక పరికరాలను గుంటూరు జీజిహెచ్ కీ తరలించడంపై ఆయన స్పందిస్తూ మాట్లాడారు. గత వైఎస్ఆర్సీపి పాలనలో మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆ మెడికల్ కాలేజీ, ఆసుపత్రిని ఏర్పాటు చేశారన్నారు. అయితే ఆ మెడికల్ కాలేజీతో పాటు మిగతా కాలేజీలను ప్రైవేట్ పరం చేసేందుకు కూటమి ప్రభుత్వం పూనుకుందన్నారు. గతంలో కూడా పులివెందుల మెడికల్ కాలేజీకీ జాతీయ వైద్య కమిషన్ 50 ఎంబిబిఎస్ సీట్లు కేటాయిస్తే, వీటిని కూటమి ప్రభుత్వం రద్దు కోరిన విషయాన్ని గుర్తు చేశారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని కూడా ఇతర కాలేజీలకు పంపడం కూడా జరిగిందన్నారు. ఇప్పుడు ప్రస్తుతం హైకాస్ట్ ఇక్యూప్మేంట్(అత్యాధునిక పరికరాలు) లను గుంటూరు జీజిహెచ్ కీ తరలించడం దురదృష్టకరం అన్నారు. ఇది కేవలం రాజకీయ కక్ష్య సాధింపుతోనే ఆ పరికరాలను తరలించారని ఆరోపించారు.

## సమాజానికి ఎన్.ఎస్.ఎస్. సేవలు ప్రశంసనీయం

### డీఎస్పి మురళి నాయక్
### ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చు కోవాలి..
### ఎన్.ఎస్.ఎస్. స్పెషల్ క్యాంప్ ముగింపు కార్యక్రమం
### వాలంటీర్లకు ప్రశంసాపత్రాల బహుకరణ.
### ఎన్.ఎస్.ఎస్.క్యాంప్, ట్రైనర్ ఉపాధ్యాయులకు ఘనసన్మానం




**పులివెందుల,మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, పులివెందుల అధ్వర్యంలో నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్. స్పెషల్ క్యాంప్ యూనిట్ ఒకటి కార్యక్రమాల ముగింపు సభ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, పులివెందులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన.. పులివెందుల డీఎస్పి మురళి నాయక్ మాట్లాడుతు సామాజిక సేవలలో ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్ల కృషి ప్రశంసనీయని.. నేటి సమాజం లో స్వార్థం పెరిగిపోయిందని, నేరాలు పెరిగిపోయాయని, వాటి అన్నింటి పై అవగాహన కలిగి ప్రజలను చైతన్యవంతులు చేయడం మన లాంటి విద్యావంతుల పాత్ర,బాధ్యత ఎంతో ఉందని పేర్కొన్నారు. స్పెషల్ క్యాంప్ ను విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థుల కు, కో ఆర్డినేటర్, ట్రైనర్‌లను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాసులు, ఎన్.ఎస్.ఎస్ కో- ఆర్డినేటర్ డాక్టర్ యు.శ్రీనిత, జన విజ్ఞాన వేదిక జాతీయ కార్యదర్శి పి. సనావుల్లా ఆధ్వర్యంలో మహిళా సాధికారత కార్యక్రమాలను నిర్వహించడం జరిగినది. ఈ క్యాంప్ సర్టిఫికేట్ పత్రాల బహుకరణ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక పి. సనావుల్లా మాట్లాడుతూ ' గెలుపు నీ లక్ష్యం అయితే ప్రపంచం కూడా నీ ముందు తలవంచుతుంది. ఆడపిల్ల అంటే బలహీనత కాదని, ధైర్యానికి పట్టుదలకు నిర్వచనమని, లక్ష్యానికి కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ యు.శ్రీనిత మాట్లాడుతూ మనము నిల బడే ప్రదేశం చిన్నదైనా మనస్ఫూర్తిగా ఆకాశాన్ని తాకాలని, ఆడపిల్లలు తమ ప్రతిభతో ఇంటిని వెలిగించగలదని, తన పట్టుదలతో ప్రపంచాన్ని జయించగలరని.అలాగే వాలంటీర్లను ఉద్దేశించి సమాజానికి సేవ చేయడంతో పాటు విద్యలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలియ తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ సర్టిఫికెట్స్ బహుకరించారు. క్యాంప్ నందు విద్యార్థినిలు నృత్యాలతో, పాటలు, ప్రసంగాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.బాల నారాయణ, ప్రధానోపాధ్యాయులు బి. సుధాకర్ రెడ్డి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు రెడ్డి, యూనస్ శ్రీనిసులు పాల్గొన్నారు.

## దుర్గా మల్లేశ్వరసన్నిధిలో వైభోపేతంగా జ్వాలతోరణం కోటి దీపోత్సవ కార్యక్రమం..!

### భక్తులకు పత్తి అలంకారంలో దర్శనమిచ్చిన దుర్గా మల్లేశ్వరులు
### పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ





**బద్వేల్, పేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణములోని పోలీస్ స్టేషన్ ఆవరణములో వెలిసియున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి సన్నిధిలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కోటి దీపోత్సవం జ్వాలతోరణ మహెూత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని దేశంలో ఆలయ అభివృద్ధి కమిటీ వారు భక్తులు కోటి దీపోత్సవం జ్వాలాతోరణం మహెూత్సవాలు తిలకించేందుకు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు ప్రదీప్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో జ్వాలతోరణాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జ్వాలాతోరణన్ని వెలిగించారు. ఈ కార్యక్రమాన్ని తొలగించేందుకు బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి దంపతులు అదేవిధంగా స్థానికంగా ఉన్న అధికారులు తదితరులు పాల్గొని జ్వాలాతోరణ కార్యక్రమాన్ని తిలకించారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రధాన అర్చకులు ప్రదీప్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాలు నడుమ శివనామ స్మరణతో భక్తిశ్రద్ధలతో మంత్రాచారణ నడుమ దుర్గాదేవి అమ్మవారికి శ్రీ మల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు మహిళలచే కుంకుమ మార్చనతో భక్తిశ్రద్ధలతో మహిళలు శివనామస్మరణతో కోటి దీపోత్సవ సందర్భముగా వారి వారి స్థానములలో లక్ష వోత్తులను వెలిగించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం అమ్మవారి సన్నిధిలో భక్తులకు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి కాయా కర్పూరం అర్పించి వేద పండితుల ఆశీర్వచనాలు పొందారు. కార్యక్రమా%శీ% అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. జ్వాలా తోరణం కోటి దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు పాల్గొనేందుకు తిలకించేందుకు స్థానిక,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జ్వాలతో జ్వాలాతోరణం కార్యక్రమం అనంతరం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవతామూర్తులను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పద్మావతి



మెడికల్ స్టోర్ అధినేతదరిశి సుబ్బరాజా మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ టిడిపి సీనియర్ నాయకుడు వడ్లపూటి నాగభూషణం అశోక్ రెడ్డి మనోహర్ రెడ్డి. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు..

సూర్య
www.suryaa.com



# దువ్వూరు మండలంలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**కళకళలాడిన శివాలయాలు**

**తెల్లవారుజాము నుంచి దేవాలయాలకు బయలుదేరిన భక్తులు**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలంలో కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలోని శివాలయాలతో పాటు వివిధ దేవాలయాల్లో భక్తులు దేవత మూర్తులను సందర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. మహిళలు పెద్ద ఎత్తున తెల్లవారుజామున రెండు గంటల నుంచి శివాలయాలకు వెళ్లి 365 వొత్తులను వెలిగించి మొక్కు బడులు తీర్చుకున్నారు. జ్యోతిష్యం ప్రకారం, కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమికి ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. ఈ పర్వదినాన దీపదానం చేయడాన్ని శుభప్రదంగా భావిస్తారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది నవంబర్ 05న బుధవారం నాడు కార్తీక పౌర్ణమి వచ్చింది. ఇదే రోజున దేవ దీపావళి అని పండుగను కూడా జరుపుకుంటారు. ఈ పవిత్రమైన రోజున నదీ స్నానం చేసి దానధర్మాలు చేయడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని పండితులు చెబుతారు. ఈ పర్వదినాన హరిహరులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఇదిలా ఉండగా జ్యోతిష్యం ప్రకారం, ఈ పర్వదినాన శివవాస యోగం, సర్వార్ధ సిద్ధి యోగాలు ఏర్పడనున్నాయి. మరోవైపు శుక్రుడు పాలించే భరణి నక్షత్ర ప్రభావం కూడా ద్వాదశ రాశులపై ఉంటుంది. ఈ శుభ యోగాల వేళ వృషభం సహా కొన్ని రాశుల వారికి ఆర్థిక పరంగా అద్భుతమైన ప్రయోజనాలు కలగనున్నాయి. మండలంలోని పాత దువ్వూరులో వెలసిన భీమ లింగేశ్వర స్వామి శివాలయం నందు, శ్రీ కోదండరామ స్వామి దేవాలయం నందు , గుడిపాడు, కానగూడూరు ,ఇడమడక, పుల్లారెడ్డిపేట, చింతకుంట, గొల్లపల్లె, నీలోపురం గ్రామ సమీపంలో వెలసిన కొండ్రాయుడు ఈశ్వర స్వామి, గోపులాపురం క్రాస్ రోడ్డు వద్ద గల గుండాలఈశ్వర స్వామి, అలాగే అన్ని గ్రామాలలో గల దేవాలయాల యందు పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకుని కాయ కర్పూరం చెల్లించి కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చాలా దేవాలయాల యందు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే పాత దువ్వూరులో హరి భజన నిర్వహించారు.

## గౌరిదేవి కార్తీక మహోత్సవంలో తులసిరెడ్డి దంపతులు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక బలిజ సంఘం వీధిలో వెలసిన శ్రీగౌరిదేవి ఆలయంలో కార్తీక మహోత్సవాల్లో తులసిరెడ్డి దంపతులు పాల్గొన్నారు. పురాణాల ప్రకారం కార్తీక మాసం ఎంతో పవిత్రమైందని, మహిమాన్వితమైందని, హరిహరులకు పీతిపాత్రమైన మాసం అని తులసిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షులు కుళాయప్ప, చంద్రశేఖర్, గౌరవాధ్యక్షులు రెడ్డయ్య, లక్ష్మీనారాయణ, బాబు, రామాంజీ, కాంగ్రెస్ నాయకులు అమర్నాథరెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, నాగరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## కోన మల్లేశ్వర ఆలయంలో మహిళలు లక్ష దీపారోత్సవం



లింగాల మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని వార్నపల్లి గ్రామ సమీపాన ఉన్న కోనమల్లేశ్వర కోనలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఉదయము తెల్లవారుజామున నుండి భక్తులు కోనేరులో పుణ్య స్థానాలు చేసి ఆలయంలో దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీలు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా ఆలయ అధికారులు పోలీసు సిబ్బందితో అన్ని రకాలుగా ఏర్పాటు చేశామని వారు అన్నారు. అలాగే ఈ కోన మల్లేశ్వర ఆలయంలో నిత్యన్నదానం ఉంటుందని అలాగే ప్రతి సోమవారం ఈ ఆలయం భక్తులతో కిటకిటలాడుతుంద ని వారు అన్నారు. ఆలయ అర్చకులు రాజశేఖర్ శాస్త్రి మాట్లాడుతూ బుధవారం కార్తీక పౌర్ణమి రోజు కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని వారు అన్నారు అలాగే ఈ కార్తీకమాసంలో ఈ కార్తీకమాసంలో భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుంటే వారి కోరికలు తీరుతా యని ఆలయ అర్చ కులు భక్తులకు వివరించారు.

# కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి - కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎగ్జిబిషన్ నిధుల వసూళ్లలో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మున్సిపల్ 13 వ వార్డు కౌన్సిలర్ ఎస్ ఇర్ఫాన్ భాష రాష్ట్ర మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కి మున్సిపల్ ఎగ్జిబిషన్ ఏర్పాటు, అలాగే మున్సిపాలిటీకి రావలసిన రుసుము బకాయిల విషయాన్ని పొందుపరుస్తూ బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ భాష మాట్లాడుతూ, ఎగ్జిబిషన్ టెండర్ మొత్తం రెండు కోట్ల 25 లక్షలు కాగా ఇప్పటివరకు కేవలం ఒక కోటి 46 లక్షల రూపాయలు మాత్రమే ఎగ్జిబిషన్ నిర్వాహకుల వద్ద నుండి వస్తువులు చేయబడ్డాయని మిగిలిన దాదాపు 79 లక్షల రూపాయలు బకాయిలపై మున్సిపల్ అధికారులు ఎటువంటి చర్య తీసుకోకపోవడం అనుచితమని ఆయన అభిప్రాయపడి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సొమ్మును ఎగవేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తాను సహించబోనని స్పష్టం చేస్తూ మున్సిపల్ ఖజానాకు రావలసిన డబ్బులు పరుల జేబుల్లోకి వెళ్ళనివ్వనని, ఈ విషయంలో మున్సిపల్ కమిషనర్ వైఖరి పలు అనుమానాలకు తావిస్తోందని నియమాలను తుంగలో తొక్కి ఎగ్జిబిషన్ నిర్వాహకులకు మున్సిపల్ కమిషనర్ అనుకూలంగా వ్యవహరించారని ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. పై రావలసిన దాదాపు 79 లక్షల రూపాయలతో ప్రొద్దుటూరు నందు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చునని నిధుల దుర్వినియోగం జరుగుతుంటే మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించటం సిగ్గుచేటు అన్నారు. ప్రొద్దుటూరు ప్రజల హక్కుల కోసం అవసరమైతే తాను రోడ్డు ఎక్కి అయినా అధికారులను నిలదీస్తానని హెచ్చరించారు. బకాయిలు వసూలు చేయటంలో జాప్యం




నిర్లక్ష్యం వహించిన మున్సిపల్ కమిషనర్ పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇర్ఫాన్ భాష కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. గతంలో జరిగిన మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలోనే దసరా–నవరాత్రుల సందర్భంగా జరగబోయే ఎగ్జిబిషన్ అనుమతులపై కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా ముందస్తుగానే హెచ్చరించారు. ఎగ్జిబిషన్ నిర్వహణకు అనుమతులు ఇవ్వాలంటే పూర్తి మొత్తాన్ని చెల్లించిన వారికే ఇవ్వాలి. ప్రజా సొమ్ము దుర్వినియోగం జరగకుండా చూడాలి అని స్పష్టంగా కమిషనర్‌కు సూచించారు. అయితే ఆ సూచనలను అధికారులు పట్టించుకోకపోవడంతో, ఈ పరిస్థితికి బాధ్యత మునిసిపల్ కమిషనర్‌పైనే ఉందని ఆయన వివరించారు. ఎగ్జిబిషన్ ముగియడానికి మూడు రోజులు మాత్రమే మిగిలి ఉండగా, ఇప్పటికే చాలా స్టాళ్లు మూతపడిన పరిస్థితి ఉందని, అయినప్పటికీ ఇంకా డబ్బులు వసూలు చేయకపోవడం అనేది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని తెలిపారు.

# టిడిపి నేతలు ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టాలని చూస్తే సహించం

## మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: టిడిపి నేతలు ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టాలని చూస్తే సహించమని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు మహిళలు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకుల తో కలిసి ఉదయం 10 గంటలకు సుమారు కోటి రూపాయలు ఎగ్జిబిషన్ బకాయిలు ప్రజాధనాన్ని కాపాడడం కోసం మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి రిలే నిరాహార దీక్ష మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి నేతలు ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన సుమారు కోటి రూపాయలు ఎగ్జిబిషన్ బకాయిలు ఎగరగొట్టేందుకు ప్రయత్నిస్తు న్నారని ప్రజాధనం కాపాడేందుకు తాము ఇల్లు వాకిలి వదిలి ఎండకు కుటుంబాలతో కలిసి బువ్వ మానేసి రోడ్లపై ప్రజల కోసం ప్రజాధనాన్ని కాపాడేందుకు కోసం రోడ్లో ఎక్కి దీక్ష చేపట్టామని పేర్కొన్నారు. జూదం, నకిలీమద్యం, అక్రమ ఇసుక రవాణా, బెట్టింగ్లు, క్యాసినొ ,అమ్మాయిలు లతో టిడిపి నేతలు విలాసమైన జీవితాలు గడుపుతున్నారన్నారు. ఎగ్జిబిషన్ నిర్వహించింది దొరసానిపల్లి చెందిన టిడిపి మండల నాయకుడు మాడెం సుధాకర్ అని చెప్పారు. రూల్స్ ప్రకారంగా చూస్తే ఎగ్జిబిషన్ టెండర్ డబ్బులు చెల్లించింతవరకు వర్క్ ఆర్డర్ ను కమీషనర్ ఇవ్వరాదన్నారు. కానీ కమిషనర్ వరద కోసం రూల్స్ ను అతిక్రమించి సుమారు ?2 కోట్ల పైన కట్టవలసిన టెండర్ డబ్బులు పూర్తిగా మున్సిపాలిటీకి కట్టకుండానే కేవలం ?25 లక్షలు కట్టించుకొని వర్క ఆర్డర్ ఇచ్చారన్నారు. సుమారు ?1కోటి రూపాయలు వరకు ఇంకా ఎగ్జిబిషన్ బకాయిలు చెల్లించాల్సిందని చెప్పారు. ఎగ్జిబిషన్ మొదలుపెట్టి 45రోజులు అయిపోయిన ఇంతవరకు మున్సిపల్ ఖజానాకు బకాయి డబ్బులు ఎందుకు చేరలేదన్నారు. నిర్వాహకుడు తట్టా బుట్టా సర్దుకుని సామాన్లతో సహా ఉడగొట్టుకుని పోతున్నారని కానీ కమిషనర్ వారితో డబ్బులు వసూలు చేసుకోలేని పరిస్థితులు ఉన్నారని దీనిపై హై కోర్టులో కూడా కేస్ కూడా




వేసామన్నారు. దీనిపై హైకోర్టు విచారణ చేసి డీఎంఏ కు నోటీసులు ఇచ్చిందని దీంతో డిఎంఏ మున్సిపాలిటీ పై రూల్స్ వైలెట్ చేసి ఎందుకు వర్కర్ ఇచ్చారు వెంటనే బకాయిలు వసూలు చేయాలని అధికారులకు ఒత్తిడి తీసుకొచ్చిందని చెప్పారు. మున్సిపల్ అధికారులు మాటలను లెక్కచేయకుండా బకాయిలు ఎగరగొట్టేందుకు వరద నీడలో నిర్వాహకులు దాక్కున్నారని ఆయన చెప్పారు. ప్రజాధనాన్ని దోపిడీదారులు స్వాహా చేస్తుంటే సపోర్ట్ చేయడం ఏంటని నీ నీడలో ఎందుకు పెట్టుకున్నావని, అసలు ఎమ్మెల్యే పదవికి ఎలా అర్హుడని అని ఘాటుగా ప్రశ్నించారు. ఒకటి రాజకీయ ప్రయోజనం కోసం రెండోది అందులో భాగం వస్తుందని కారణం చేతే బకాయిలు ఎగర గొట్టే వారికి ప్రోత్సహిస్తున్నారన్నారు. వైయస్సార్సీపి ప్రభుత్వంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్న క్లబ్బులను మూసి వేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వాటిని తిరిగి ప్రారంభించారని అయితే కొత్తగా వచ్చిన జిల్లా ఎస్పి వాటిని బంద్ చేయించారన్నారు. ప్రజాధనం కాపాడేందుకు మున్సిపల్ ఖజానాలో బకాయిలు జమ అయ్యేవరకు తమ కోర్టు ద్వారా, రిలే నిరాహార దీక్షల ద్వారా నిరంతరం కృషి చేస్తామన్నారు. అప్పటికి కాకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# కత్తెరగండ్లలో అన్నదాన కార్యక్రమం

**దాతలు మన్నూరు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు ఇండ్ల రామకృష్ణారెడ్డి**

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా కాశినాయన మండలం కత్తెరగండ్ల గ్రామంలో వెలసిన శ్రీ ఇష్టకామేశ్వరి దేవి సమేత సాంబశివ స్వామి శివాలయం లో గురు పౌర్ణమి సందర్భంగా దాతలు మన్నూరు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మన్నూరు రామ్మోహన్ రెడ్డి,ఉపాధ్యాయుడు ఇండ్ల రామకృష్ణారెడ్డి భక్తులకు అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసులు పాల్గొన్నారు. పోరుమామిళ్ల వెంకటేశ్వర స్వామి దేవాలయం పురోహితుడు కిషోర్ శర్మ ఆధ్వర్యంలో సత్యనారాయణ వ్రతం జరిపించారు. అనంతరం దాతలు మాట్లాడుతూ గురు పౌర్ణమి సందర్భంగా భక్తాదులకు అన్నదానాన్ని ఏర్పాటు చేయడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని, అలాగే పరమేశ్వరుని ఆశీస్సులు అందరికి ఎల్లవేళలా ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, మరియు భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

